News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :155 | ఖమ్మం | ఆదివారం, జూలై 20, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## మోడీ జీ 5 ఫైటర్ జెట్ల గురించి నిజం చెప్పండి..?



ఇటీవల భారత్, పాక్ మధ్య జరిగిన సైనిక దాడుల్లో ఐదు యుద్ధ విమానాలు కుప్పకూలాయని అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు కొత్త చర్చకు తెరలేపాయి. ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ ప్రధాని మోడీని ప్రశ్నించారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. భారత్, పాక్ మధ్య జరిగిన సైనిక దాడుల్లో కూలిన ఐదు యుద్ధ విమానాల గురించి నిజం చెప్పండి మోడీ జీ.. దేశానికి నిజం తెలుసుకునే హక్కు ఉందని పేర్కొన్నారు.

వివరాలు 2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ రెండోసారి నోటీసు



ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ IPS అధికారి,బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్?కు సిట్ రెండో నోటీసు ఇచ్చింది. జులై 14 న సిట్ నోటీసులకు స్పందించక పోవడంతో రెండో సారి RS ప్రవీణ్ కుమార్ కు సిట్ నోటీసులు జారీ చేసింది. వారం రోజుల్లో విచారణకు హాజరై వాంగ్మూలం ఇవ్వాలని తాజా నోటీస్?లో సిట్ స్పష్టం చేసింది. ఎప్పుడు హాజరు

వివరాలు 2లో..

## బలహీనవర్గాల సంక్షేమానికే... కులసర్వే

- అది డేటా మాత్రమే కాదు.. తెలంగాణకు మెగాహెల్త్ చెకప్
- అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు
- నిపుణుల కమిటీ నివేదికపై మంత్రిమండలిలో చర్చిస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- సీఎంకు సర్వే నివేదిక అందించిన స్వతంత్ర నిపుణుల కమిటీ




రాష్ట్రంలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, రాజకీయ కులసర్వే కేవలం డేటా కాదని, తెలంగాణకు నిర్వహించిన మెగా హెల్త్‌చెకప్ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని బలహీనవర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయాన్ని అమలు చేసేందుకు ఈ నివేదిక ఉపయోగపడుతుందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కుల సర్వే విజయవంతంగా పూర్తి చేశామని వెల్లడించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కులగణన నివేదికను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ 300 పేజీలతో కూడిన వివరణాత్మక నివేదికను శనివారం మంత్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి సంస్థలో జరిగిన సమావేశంలో సీఎంకు అందజేసింది. కమిటీ ఛైర్‌పర్సన్ జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, సభ్యులు కంచ ఐలయ్య, హిమాన్షు,

వివరాలు 2లో..




# బండి X ఈటల

## హుజూరాబాద్ బీజేపీలో లొల్లి

### పార్టీలో గ్రూపుల్లేవంటున్న బండి

ఎంపీ ఎలక్షన్లలో పార్టీకి హుజూరాబాద్‌లో తక్కువ ఓట్లు రావాలని కొందరు నాయకులు పనిచేశారని ఆరోపణ

ఎక్కడా లేని సమస్య ఇక్కడే ఎందుకు వస్తుందని కామెంట్

తమకు ప్రయార్టీ లేదన్న ఈటల వర్గం శామీర్ పేట నివాసానికి వచ్చి ఆందోళన

' బీజేపీలో వర్గమనే ఉండదు.. అందరూ పార్టీ కోసమే పనిచేయాలి. ఒకాయన చేరినప్పుడు నేను అంత యాక్టీవ్ గా లేను.. పార్టీలో ఎక్కడా లేని పంచాయతీలు హుజూరాబాద్ లోనే ఎందుకు వస్తుంది. ఎంపీ ఎలక్షన్ల పార్టీకి హుజూరాబాద్ లో తక్కువ ఓట్లు రావాలని కొందరు పనిచేసిండ్రు.. వాళ్లకు టికెట్లు ఇవ్వుమంటవా..? ఎవరు ఏ వర్గమో నాకేం తెలుస్తది. వ్యక్తి కోసం పనిచేస్తే టికెట్లు ఇవ్వం.



## 2026లో కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభం

- నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి
- కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ వరంగల్ ప్రజల చిరకాల వాంఛ అని వ్యాఖ్య
- త్వరలో 150 లోకోమోటివ్‌లు ఎగుమతి అవుతాయని వెల్లడి

కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో 2026లో ఉత్పత్తి ప్రారంభమవుతుందని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు.ఈ సందర్భంగా అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ, కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని అన్నారు. కాజీపేటలో మెగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం నిర్మిస్తోందని ఆయన పేర్కొన్నారు.పనులు వేగంగా సాగుతున్నట్లు ఆయన తెలిపారు. 2026లో ఉత్పత్తి ప్రారంభమవుతుందని ఆయన వెల్లడించారు.

వివరాలు 2లో..



## టీడీపీ దుష్ట సంస్కృతికి ఈ వ్యాఖ్యలు నిదర్శనం



- రోజాపై టీడీపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు... తీవ్రస్థాయిలో స్పందించిన జగన్
- నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ వ్యాఖ్యల దుమారం
- సోషల్ మీడియాలో స్పందించిన వైసీపీ అధినేత జగన్
- నా సోదరి రోజా అంటూ భారీ ట్వీట్

వివరాలు 2లో..

### ఆర్థిక వివాదాలు, అనుమానంతోనే

## సీపీఐ నాయకుడి హత్య

### ఐదుగురు నిందితుల అరెస్టు



హైదరాబాద్ మలక్‌పేట్ పరిధిలో సీపీఐ నాయకుడు చందురాథోడ్ ఎలియాస్ చందునాయక్(47) హత్య కేసులో ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రెండు తుపాకులు, 45 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఆర్థిక వివాదాలు, వివాహేతర సంబంధముందనే అనుమానంతోనే హత్య చేసినట్లు నిర్ధారించారు. సైదాబాద్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం సౌత్ ఈస్ట్ అదనపు డీసీపీ శ్రీకాంత్, టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ శ్రీనివాస్‌రావు, మలక్‌పేట్ ఏసీపీ సుబ్బరామిరెడ్డి

వివరాలు 2లో..

### తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ గా ఏకే

## సింగ్ ప్రమాణస్వీకారం



- తెలంగాణ ఏడో చీఫ్ జస్టిస్ గా ఏకే సింగ్
- ప్రమాణస్వీకారం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- హాజరైన సీఎం రేవంత్, పలువురు మంత్రులు

వివరాలు 2లో..

### మరో నయీంలా

## మైనంపల్లి వ్యవహరిస్తున్నారు



- బీఆర్ఎస్ కార్యకర్తలను మైనంపల్లి భయాందోళనలకు గురి చేస్తున్నారన్న శ్రవణ్
- కేటీఆర్ పై, బీఆర్ఎస్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని వ్యాఖ్య
- బీఆర్ఎస్ ఆయనకు ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్న శ్రవణ్

వివరాలు 2లో..

### ఆ డబ్బుతో ఐదు పోలవరం

## ప్రాజెక్టులు కట్టొచ్చు

- అనకాపల్లి జిల్లాలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం
- చోడవరం నియోజకవర్గంలో మంత్రి నిమ్మల పర్యటన
- ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాల అమలును వివరించిన వైనం



## ఆ పిల్లల బాధను చూసి చలించిపోయా

- ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి
- విశాఖ సాగర తీరంలో 'తలసీమియా రన్'
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలు

వివరాలు 2లో..

'హైదరాబాద్‌లోని రక్తనిధి కేంద్రంలో జరిగే ఎన్టీఆర్ ట్రస్ట్ సమావేశాలకు వెళ్లిన సమయంలో చాలా మంది తల్లులు తలసీమియా బారిన పడిన తమ పిల్లలతో రక్తం కోసం ఎదురు చూసేవారు. ఏమైనా సహాయం చేయగలరా



# బలహీనవర్గాల సంక్షేమానికే... కులసర్వే

- మొదటి పేజి తరువాయి

డాక్టర్ సుఖదేవ్ తొరాట్, నిఖిల్‌డే, భాంగ్యభూక్య, పురుషోత్తంరెడ్డి, ప్రవీణ్ చక్రవర్తి, కమిటీ కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి సమావేశమయ్యారు. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు పొన్నం, ఉత్తమ్, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేంనరేందర్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ముఖ్యకార్యదర్శి వి.శేషాద్రి, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి ఇ.శ్రీధర్, గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి ఎ.శరత్ పాల్గొన్నారు. సర్వే శాస్త్రీయంగా, సమగ్రంగా, వాస్తవికంగా ఉందని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికలోని అంశాలు, సూచనలు మంత్రిమండలిలో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సామాజిక న్యాయం, అన్నివర్గాల సాధికారత లక్ష్యంగా దేశంలోని తొలిసారిగా సామాజిక, ఆర్థిక, కులసర్వే నిర్వహించామన్నారు. రాష్ట్రంలో పట్టణాలు, గ్రామాల మధ్య వ్యత్యాసాలు, కారణాలపై నిపుణుల కమిటీ అధ్యయనం చేయాలన్నారు. ప్రజావసరాలు గుర్తించి సరైన సూచనలివ్వాలని కమిటీని కోరుతున్నానని పేర్కొన్నారు.

సర్వే విశ్లేషణ ఆధారంగా వనరులు అందిస్తాం: డిప్యూటీ సీఎం

రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన కులసర్వే విశ్లేషణ ఈ దేశ దిశను మార్చుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. "సర్వే నివేదికపై స్వతంత్ర నిపుణులు చేసిన అధ్యయనం చరిత్రాత్మకమైనది. ప్రపంచవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లోని ప్రముఖులు, వివాదరహితుల్ని సభ్యులుగా నియమించాం. ఈ విశ్లేషణ ఆధారంగా సంపద, వనరులు ఇంకా అందని వర్గాలకు అవన్నీ చేరవేస్తాం. భారత్ జోడో యాత్రలో రాహుల్ ఇచ్చిన మాట మేరకు మా ప్రభుత్వం కులసర్వే చేపట్టింది. దీనిపై మంత్రిమండలిలో చర్చించి విజయవంతంగా సర్వేను ముగించాం. అసెంబ్లీలోనూ ఈ కులసర్వేపై ప్రశ్నలు అడిగారు తప్ప... లోపాలున్నాయని ఎవరూ చెప్పలేదు. అణగారిన వర్గాలకు ప్రయోజనం చేయాలన్న బాధ్యతతో చేసిన సర్వే విజయవంతమైంది" అని పేర్కొన్నారు.

**సర్వే జరిగిందిలా..**

మొదటిదశలో 2024 నవంబరు 6 నుంచి డిసెంబరు 25 వరకు 50 రోజుల పాటు సర్వే నిర్వహించింది. జనాభా వివరాల కోసం జిల్లాలోని ప్రతి 150 కుటుంబాలను ఒకబ్లాక్‌గా పేర్కొని, ఆ బ్లాక్‌కు ఒక ఎన్యుమరేటర్‌ను.. ఇలా 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్‌వైజర్‌ను నియమించింది. తొలివిడతలో 96.9 శాతం కుటుంబాలను సర్వే చేసి, ఆ వివరాలను 36 రోజుల్లో డేటా ఎంట్రీ చేసింది. వివిధ కారణాలతో తొలిదశలో పాల్గొనని కుటుంబాలకు ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు మరోసారి అవకాశం కల్పించింది. సర్వేను పూర్తిచేసి ఆ నివేదికను శాసనసభకు అందజేసింది. సర్వే ఫలితాలు అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్ర వర్కింగ్ గ్రూపు ఏర్పాటు చేసి, వివరణాత్మక నివేదిక ఇవ్వాలని సూచించింది. ఈ కమిటీ సమావేశాలు నిర్వహించి, డేటా సమీకరించిన విధానం సమగ్రంగా ఉందని అభిప్రాయపడింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు ప్రస్తుతం అమల్లోని విధానాలు మెరుగుపరిచేందుకు, సామాజిక న్యాయం సాధికారతతో పాటు వెనుకబడిన వర్గాల అభివృద్ధికి సహాయపడుతుందని స్వతంత్ర నిపుణుల కమిటీ పేర్కొంది.

# బండి X ఈటల.. హుజూరాబాద్ బీజేపీలో లొల్లి..

హైదరాబాద్: బీజేపీలో కేంద్ర మంత్రి బండి సంజయ్, మల్కాజ్ గిరి ఎంపీ ఈటల వర్గాల మధ్య రచ్చ ఇవాళ (జులై 19) మరోమారు బహిర్గతమైంది. తమకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని పేర్కొంటూ హుజూరాబాద్ నియోజకవర్గానికి చెందిన కొందరు శామీర్ పేటలోని ఈటల రాజేందర్ నివాసానికి చేరుకున్నారు. రెండు రోజుల క్రితం హుజూరాబాద్ లో బండి సంజయ్ విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తమకు కనీస సమాచారం ఇవ్వలేదని వారు ఆరోపిస్తున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో తమ భవిష్యత్ ఏమిటని వారు ఈటలను ప్రశ్నిస్తున్నారు. 25 ఏళ్లుగా ఈటల వెంట ఉన్నామని సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో తమకు సీట్లు కేటాయించాలంటున్నారు. సైకిళ్ల పంపిణీకి వచ్చిన బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీలో వర్గాలు ఉండవన్నారు. వ్యక్తుల కోసం పనిచేస్తే టికెట్లు రావని కుండబద్దలు కొట్టారు. ఎక్కడా లేని పంచాయితీ హుజురాబాద్ లోనే ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. పార్టీ జెండా కోసం పనిచేసినోళ్లకు భవిష్యత్తు ఉంటుందని చెప్పుకొచ్చారు.

పరోక్షంగా ఈటలను ఉద్దేశిస్తూ.. ఒకాయన పార్టీలో చేరినప్పుడు తాను అంత యాక్టీవ్ గా లేనని చెప్పుకొచ్చారు. ఎవరి రాజకీయ భవిష్యత్ వారిదేనని కూడా అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో పార్టీకి హుజూరాబాద్ లో తక్కువ ఓట్లు రావాలని పనిచేశారని, ఆ డీటెయిల్స్ తన వద్ద ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. వాళ్లకు టికెట్లు ఇవ్వమంటారా? అని ప్రశ్నించారు. ఎవరు ఏ వర్గమో నాకేం తెలుస్తుందనీ అన్నారు.

**కాళేశ్వరం విచారణ తర్వాత మారిన సీన్**

మల్కజ్ గిరి ఎంపీ, మాజీ ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ ఇటీవల కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కేబినెట్ ఆమోదంతోనే జరిగిందని, సింగిల్ గా ఆయన నిర్ణయం తీసుకోలేదని చెప్పుకొచ్చారు. ఆ తర్వాత ఓ టీవీ చానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కూడా కాళేశ్వరం ప్రాజెక్టు ఒక అద్భుతమని అన్నారు. కాళేశ్వరం కారణంగానే తెలంగాణకు జలకళ వచ్చిందనీ చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ 'కాళేశ్వరంపై మోదీ చెప్పిందే బీజేపీ విధానం. కాళేశ్వరంపై బీజేపీ స్టాండ్ మారిందని, బీఆర్ఎస్‌తో కుమ్మక్కైందని కొంతమంది విష ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో బీజేపీ స్టాండ్ వెరీ క్లియర్. కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన అధికారులే వందల కోట్లు సంపాదించారంటే, ఇక కేసీఆర్ కుటుంబం ఏ స్థాయిలో అవినీతికి పాల్పడిందో అర్థం చేసుకోవచ్చు. "మేం మాట మార్చడానికి ఊసరవెల్లులం కాదు. నేను గతంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని, ఇప్పుడు కేంద్ర మంత్రిని. కాబట్టి అప్పుడో మాట, ఇప్పుడో మాట చెప్పొచ్చా?' అన్నారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ముథోల్ ఎమ్మెల్యే రామారావు, కాగజ్ నగర్ ఎమ్మెల్యే హరీశ్... వీళ్లంతా కాళేశ్వరం ప్రాజెక్టు పెద్ద స్కామ్ అని, సీబీఐ విచారణ జరగాలని, బండి సంజయ్ చెప్పిందే పార్టీ విధానమని ప్రకటనలు చేశారు. ఈ క్రమంలో ఈటల ఒంటరిగా మిగిలిపోయారు.

**పార్టీ అధ్యక్ష పదవి రాలే**

కాళేశ్వరంపై ఈటల చేసిన వ్యాఖ్యలు ఆయన మెడకే చుట్టుకున్నాయి. ఈ క్రమంలో ముందటి దాకా వచ్చిన అధ్యక్ష పదవి కాస్తా దూరమైందనే టాక్ పార్టీలో ఉంది. అదే నియోజకవర్గానికి చెందిన నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ ను బీజేపీ అధినాయకత్వం రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించింది.

**బండి ఏమన్నారంటే..**

' బీజేపీలో వర్గమనే ఉండదు.. అందరూ పార్టీ కోసమే పనిచేయాలి. ఒకాయన చేరినప్పుడు నేను అంత యాక్టీవ్ గా లేను.. పార్టీలో ఎక్కడా లేని పంచాయతీలు హుజూరాబాద్ లోనే ఎందుకు వస్తుంది. ఎంపీ ఎలక్షన్ల పార్టీకి హుజూరాబాద్ లో తక్కువ ఓట్లు రావాలని కొందరు పనిచేసింద్రు.. వాళ్లకు టికెట్లు ఇవ్వమంటవా..? ఎవరు ఏ వర్గమో నాకేం తెలుస్తది. వ్యక్తి కోసం పనిచేస్తే టికెట్లు ఇవ్వం.

# 2026లో కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభం

కాజీపేట నుంచి త్వరలో 150 లోకోమోటివ్‌లు కూడా ఎగుమతి అవుతాయని ఆయన అన్నారు. భవిష్యత్తులో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయారవుతాయని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ 40 ఏళ్ల పోరాటమని గుర్తు చేశారు. రైల్వే వ్యాగన్లు, కోచ్‌లు, ఇంజిన్ల తయారీ పరిశ్రమను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంజూరు చేశారని అన్నారు. రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తున్నామని వెల్లడించారు. వరంగల్‌కు ఇప్పటికే విమానాశ్రయం రావాల్సి ఉందని, ఎయిర్ పోర్టుకు భూములు ఇవ్వాలని గతంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎన్నోసార్లు అడిగామని గుర్తు చేశారు. భూసేకరణ గురించి ఈ ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నామని కిషన్ రెడ్డి అన్నారు.

# ఆ పిల్లల బాధను చూసి చలించిపోయా

- మొదటి పేజి తరువాయి

అని అడిగేవారు. ఆ పిల్లల బాధను చూసి చలించిపోయి తలసీమియాపై అవగాహన కల్పించాలనే ఆలోచన వచ్చింది. అందులో భాగంగా గత ఫిబ్రవరిలో విజయవాడలో యుఫోరియా మ్యూజికల్ నైట్ నిర్వహించాం' అని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. పాఠశాలలకు వెళ్లాల్సిన చిన్నారుల సగం జీవితం రక్తనిధి కేంద్రాలకు రావడం, రక్త మార్పిడికే సరిపోతుందని, ఊపిరి తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని ఆమె వాపోయారు. విశాఖ సాగర తీరంలో శనివారం సాయంత్రం నిర్వహించిన తలసీమియా రన్ సందర్భంగా ఆమె మాట్లాడారు.

**రన్‌లో పాల్గొన్న ప్రజలు**

'హిమోగ్లోబిన్ తక్కువగా ఉండే తలసీమియా బాధితులకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా రక్తం అందిస్తున్నాం. ఈ వ్యాధిపై ప్రజల్లో చైతన్యం కల్పించడమే మా లక్ష్యం. 7 వేల మంది రన్‌లో పాల్గొన్నారు. కార్యక్రమానికి రావాలని ప్రముఖ క్రీడాకారిణి కరణం మల్లీశ్వరిని మా బృంద సభ్యులు వెళ్లి అడగ్గా, ఆమె అంగీకరించారు. తలసీమియా బాధితుల కోసం సంగీత దర్శకుడు ఎస్ఎస్ తమన్ అందించిన నిధి నుంచి కొంత మొత్తంతో 25 పడకలతో కేంద్రం ఏర్పాటు చేశాం. ఇప్పటివరకు 8 లక్షల మందికి పైగా రక్తాన్ని అందించాం. 15 వేలకు పైగా 'సంజీవని' ఆరోగ్య శిబిరాలు నిర్వహించి.. లక్షల మందికి వైద్య సేవలందించాం' అని వివరించారు. చిన్నారుల రక్త మార్పిడికి ఫిల్టర్లు, రూ.4 వేల నుంచి రూ.6 వేల వరకు ఖర్చయ్యే మందులు అందజేస్తున్నామని చెప్పారు. దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమానికి వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి కరణం మల్లీశ్వరి, హోంమంత్రి వంగలపూడి అనిత, సంగీత దర్శకుడు ఎస్ఎస్ తమన్, ట్రస్టు సీఈవో రాజేంద్రకుమార్, ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ అధికారి గోపి తదితరులు హాజరయ్యారు. వివిధ అంతర్జాతీయ పోటీల్లో పతకాలు సాధించిన రాష్ట్ర క్రీడాకారులను ఈ సందర్భంగా సత్కరించారు. తమన్ నిర్వహించిన మ్యూజికల్ నైట్ అలరించింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ రెండోసారి నోటీసు

- మొదటి పేజి తరువాయి

అవుతారో తమకు ముందుగానే సమాచారం ఇవ్వాలని సిట్ కోరింది. తన ఫోన్ బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాక్ చేస్తుందని, ఫోన్ ట్యాపింగ్?కి పాల్పడుతుందని గతంలో %దీన్రా% రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో ఈసీ, డీజీపీకి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు చేశారు. దాని ఆధారం గానే సిట్ ప్రవీణ్ కుమార్ స్టేట్మెంట్ రికార్డ్ చేయనుంది. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో %=వా% ప్రవీణ్ కుమార్ ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ గుర్తించింది.

పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కీలక విభాగాల్లో పనిచేసిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల సొసైటీ సెక్రటరీగా పనిచేస్తూ 2021 జులైలో వీఆర్ఎస్ తీసుకుని బీఎస్పీలో చేరారు. అప్పటి నుంచి ఆర్ఎస్పీ కదలికల పైనా బీఆర్ఎస్ సర్కార్ నిఘా పెట్టింది. ఆర్ఎస్పీ ఫోన్?ను ట్యాప్ చేసి ఆయన ప్రతి కదలికనూ సర్కారు పెద్దలకు ప్రణీత్‌రావు టీమ్ చేరవేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఓడిపోయారు. అయితే, ఫోన్ ట్యాపింగ్?తో ఆర్ఎస్పీ లోటు పాట్లు తెలుసుకుని, బీఆర్ఎస్ లో చేరేలా పావులు కదిపారని అప్పట్లో జోరుగా ప్రచారం జరిగింది. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఐఏఎస్ దివ్యా దేవరాజన్, సిటీ మాజీ జాయింట్ సీపీ ఏఆర్ శ్రీనివాస్ తో పాటు ఓ హైకోర్టు జడ్జి భార్య ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు సిట్ గుర్తించింది.

# టీడీపీ దుష్ట సంస్కృతికి ఈ వ్యాఖ్యలు నిదర్శనం

వైసీపీ నేత, మాజీ మంత్రి రోజాపై నగరి టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ అనుచిత వ్యాఖ్యలు చేసినట్టుగా ఆరోపణలు రావడం తెలిసిందే.

గత కొన్నిరోజులుగా వైసీపీ నేతలు భానుప్రకాశ్ పై నిప్పులు చెరుగుతున్నారు. తాజాగా, వైసీపీ అధినేత జగన్ తొలిసారిగా ఈ వ్యవహారంపై స్పందించారు. రోజాపై టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో భారీ ట్వీట్ చేశారు. "మాజీ మంత్రి రోజాపై టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయం. తెలుగుదేశం పార్టీలో దారుణంగా మారిన దుష్ట సంస్కృతికి ఆ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయి. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపుతూ గట్టిగా మాట్లాడుతున్నందుకు, వాటిని ప్రశ్నిస్తున్నందుకూ ఓర్చుకోలేక, రెండుసార్లు ఎమ్మెల్యేగానూ, మంత్రిగానూ పని చేసిన నా సోదరి రోజాను అత్యంత అసభ్యకరమైన పదజాలంతో దూషించారు. ఇది యాదృచ్ఛికంగా జరిగింది కాదు. తమను విమర్శించే మహిళల గొంతు నొక్కడమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీలో ఒక తంతుగా మారిన అత్యంత హేయమైన సంస్కృతికి ఇది ఒక నిదర్శనం. వ్యక్తిత్వ హననం ద్వారానే చంద్రబాబు తన రాజకీయ జీవితం కొనసాగిస్తున్నారు. నిజం చెప్పాలంటే ఒక మహిళపై అత్యంత హేయంగా ఆరోపణలు చేసి, దుష్ప్రచారం చేసి ఆయన ఉన్నత పదవి పొందారు. అప్పటి నుంచే వ్యక్తిగత దాడులు, స్త్రీలను ద్వేషించే తత్వం తెలుగుదేశం పార్టీకి ఒక బ్రాండ్‌గా మారింది. ధైర్యంగా మాట్లాడే మహిళలను భయపెట్టి వారి నోరు మూయించడానికి నిస్సిగ్గుగా అత్యంత అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడంతో పాటు, విమర్శించడాన్ని ఆ పార్టీ నాయకులు ఒక ఆనవాయతీగా పెట్టుకున్నారు. ఆ కోవలోనే గత ఏడాది కాలంగా అనేక మంది మహిళా నాయకురాళ్లను వారు దారుణంగా వేధించారు, అవమానించారు. తనపై ఒక ఎమ్మెల్యే చేసిన అత్యంత హేయమైన వ్యాఖ్యలపై ఫిర్యాదు చేయడానికి రోజా వెళ్లగా, వాస్తవాలు స్పష్టంగా కళ్లెదుటే కనిపిస్తున్నా పోలీసులు తిరిగి ఆమెపైనే సందేహాలు వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఎంత దారుణంగా మారింది? టీడీపీ గుండాలను రక్షించేందుకు వారు ఏ స్థాయిలో తమ బాధ్యత, కర్తవ్యాన్ని మర్చి వ్యవహరిస్తున్నారన్నది చూపుతున్నాయి. నిజానికి ఒక్క రోజా విషయంలోనే కాదు. మాజీ మంత్రి విడదల రజని, కృష్ణా జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికతో పాటు, మా పార్టీకి చెందిన పలువురు నాయకుల కుటుంబ సభ్యుల విషయంలో కూడా చాలా అవమానకర ఘటనలు చోటు చేసుకున్నాయి. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఏ మాత్రం రక్షణ లేకుండా పోయింది. వారికి కనీస గౌరవ, మర్యాదలు దక్కడం లేదు. వారికి ఏ విధంగానూ న్యాయం జరగడం లేదు. ఇకనైనా మాజీ మంత్రి రోజాను దారుణంగా అవమానించిన ఎమ్మెల్యే భానుప్రకాశ్ ను తక్షణమే అరెస్టు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి" అంటూ జగన్ డిమాండ్ చేశారు.

## వచ్చే ఏడాది కల్లా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ రెడీ

- మొదటి పేజి తరువాయి

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ 40 ఏళ్ల పోరాటమని గుర్తు చేశారు. రైల్వే వ్యాగన్లు, కోచ్‌లు, ఇంజిన్ల తయారీ పరిశ్రమను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంజూరు చేశారని అన్నారు. రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తున్నామని వెల్లడించారు. వరంగల్‌కు ఇప్పటికే విమానాశ్రయం రావాల్సి ఉందని, ఎయిర్ పోర్టుకు భూములు ఇవ్వాలని గతంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎన్నోసార్లు అడిగామని గుర్తు చేశారు. భూసేకరణ గురించి ఈ ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నామని కిషన్ రెడ్డి అన్నారు.

## తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ గా ఏకే సింగ్ ప్రమాణస్వీకారం

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జ స్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణస్వీకారం చేశారు.

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. రాజ్ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తులు, సీఎం రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్, శాసనమండలి ఛైర్మన్, పలువురు మంత్రులు హాజరయ్యారు. ఇప్పటి వరకు తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ లుగా ఆరుగురు పనిచేశారు. జస్టిస్ ఏకే సింగ్ ఏడో చీఫ్ జస్టిస్.

## మరో నయీంలా మైనంపల్లి వ్యవహరిస్తున్నారు

:కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హను మంతరావుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తీవ్ర వి మర్శలు గుప్పించారు. మరో న యీం మాదిరి మైనంపల్లి వ్యవహరిస్తూ... బీఆర్ఎస్ కార్యకర్తలను భయాందోళనలకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ లో రౌడీయిజానికి అడ్డూ అదుపూ లేదని చెప్పడానికి మల్కాజ్ గిరి నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలే నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని శ్రవణ్ మండిపడ్డారు. ఇది రౌడీ పాలనా? లేక ప్రజాపాలనా? అనేది సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మైనంపల్లిలో మార్పు వస్తుందేమోనని ఇన్నాళ్లు ఎదురు చూశామని... కానీ ఆయనలో ఎలాంటి మార్పు రాలేదని అన్నారు. ఈరోజు గాంధీభవన్ లో మాట్లాడుతూ కేటీఆర్, బీఆర్ఎస్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని చెప్పారు. చీమలపుట్టలోకి పాములు చొరబడనట్టు మల్కాజిగిరిలోకి మైనంపల్లి చొరబడి రౌడీయిజం చేస్తున్నాడని మండిపడ్డారు.

మైనంపల్లిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. కేటీఆర్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయినప్పుడు ఆయన కాళ్లు మొక్కిన మైనంపల్లి.... ఈరోజు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆయనకు ఎన్నో అవకాశాలు ఇచ్చినప్పటికీ విశ్వాసం లేకుండా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు.

## ఆర్థిక వివాదాలు, అనుమానంతోనే సీపీఐ నాయకుడి హత్య

- మొదటి పేజి తరువాయి

తదితరులతో కలిసి డీసీపీ చైతన్యకుమార్ వివరాలు వెల్లడించారు.

ముఠా ఏర్పాటు చేసి...జనగామ జిల్లా సీతారాంపురానికి చెందిన రాజేశ్ ఎలియాస్ రాజన్న(48) గతంలో సీపీఐ(ఎంఎల్)లో పనిచేసేవాడు. మావోయిస్టులకు సమాచారం చేరవేసేవాడు. నాలుగేళ్ల క్రితం ఉప్పల్ భగాయత్‌కు మకాం మార్చాడు. సీపీఐలో చేరి... చందురాథోడ్ ప్రధాన అనుచరుడిగా ఉండేవాడు. 2022లో హయత్‌నగర్ మండలం కుంట్లూరు సమీపంలో వీరిద్దరూ.. 8 వేల మందితో 2 వేల గుడిసెలు వేయించారు. రాజేశ్ సహకారంతో 1,300 మంది గుడిసెలు వేశారు. ఒక్కొక్కరి నుంచి చందురాథోడ్ రూ.1,000 చొప్పున రూ.13 లక్షలు వసూలు చేశాడు. స్థిరాస్తి వ్యాపారి బాల్‌రెడ్డిని బెదిరించి, అతడి నుంచి రూ.15 లక్షలు తీసుకున్నాడు. రాజేశ్‌కు డబ్బులివ్వలేదు. ఏడాదిన్నర క్రితం ఉప్పల్ భగాయత్‌లో ఓ మహిళతో ఉన్న సమయంలో రాజేశ్‌ను అతడి భార్యకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టించాడు.

వసూలు చేసిన డబ్బులో తనకు వాటా ఇవ్వకపోవడంతోపాటు తన భార్యతో చందు రాథోడ్‌కు వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో అతడిపై ప్రతీకారం తీర్చుకోవాలనుకున్నాడు. సరూర్‌నగర్‌కు చెందిన కె.ఏడుకొండలు(41), నెల్లూరు జిల్లాకు చెందిన అర్జున్ జ్ఞానప్రకాశ్(26), ఎల్.రాంబాబు(30), భువనగిరికి చెందిన కె.ప్రశాంత్(30), ఇల్లెందుకు చెందిన శ్రీనులతో ముఠా ఏర్పాటు చేశాడు. రాజేశ్ వద్ద ఉన్న పిస్టల్, రివాల్వర్‌లతో నాలుగైదుసార్లు హత్యకు యత్నించి విఫలమయ్యారు. ఈసారి పక్కాగా పథకం రచించారు. దిల్‌సుఖ్‌నగర్‌లో అద్దెకు తీసుకున్న కారులో ఆరుగురు నిందితులు ఈ నెల 15న ఉదయం 6 గంటలకు మలక్‌పేట శాలివాహన నగర్‌లోని జీహెచ్ఎంసీ పార్కు వద్దకు చేరుకున్నారు. చందు రాథోడ్ ముఖంపై ప్రశాంత్ కారం పొడి చల్లాడు. జ్ఞానప్రకాశ్, శ్రీనులు రెండు తుపాకులతో కాల్పులు జరిపారు. అనంతరం కారులో పారిపోయారు.

**కారులోని బంగారం స్వాధీనం...**

400కు పైగా సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించిన పోలీసులు.. నిందితులు కోదాడకు పారిపోయినట్లు నిర్ధారించుకున్నారు. కారును పట్టుకొని, అందులో దాచిన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. వాటిపై ఉన్న నిందితుల వేలిముద్రల్లో.. పాత నేరగాళ్ల జాబితాలోని జ్ఞానప్రకాశ్‌వి గుర్తించారు. ఈ నెల 13న విశాఖలోని ఒక ఇంట్లో బంగారం కొట్టేసి హైదరాబాద్ వచ్చినట్లు తెలుసుకున్నారు. అదనపు డీసీపీ శ్రీకాంత్, అందె శ్రీనివాస్‌రావు పర్యవేక్షణలో 10 పోలీసు బృందాలు ముమ్మరంగా గాలింపు చేపట్టాయి. జనగామ, కావలి ప్రాంతాల్లో రాజన్న, ఏడుకొండలు, అర్జున్ జ్ఞానప్రకాశ్, రాంబాబు, కె.ప్రశాంత్‌లను అదుపులో తీసుకున్నారు. పరారీలో ఉన్న శ్రీను కోసం గాలిస్తున్నారు.

## మోడీ జీ 5 ఫైటర్ జెట్ల గురించి నిజం చెప్పండి..?

- మొదటి పేజి తరువాయి

ఈ మేరకు ట్రంప్ వీడియోను ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్ట్ చేశారు రాహుల్. "మోడీ జీ ఐదు జెట్‌ల గురించి నిజం ఏమిటి..? దేశానికి తెలుసుకునే హక్కు ఉంది" అని ప్రశ్నించారు. కాగా, శనివారం (జూలై 19) రిపబ్లికన్ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన డిన్నర్ సందర్భంగా ట్రంప్ భారత్, పాక్ యుద్ధం ప్రస్తావన తీసుకొచ్చారు. ఇండియా-పాక్ యుద్ధంలో 5 ఫైటర్ జెట్లు కూలిపోయాయన్న ట్రంప్.. ఆ కూలిన ఐదు జెట్లు ఏ దేశానివనే విషయం మాత్రం రివీల్ చేయకుండా సస్పెన్స్?లో పెట్టారు. దీంతో ట్రంప్ చెప్పినట్లుగా యుద్ధంలో కూలిపోయిన విమానాలు ఏ దేశానివనే దానిపై ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలోనే ట్రంప్ చెప్పిన ఐదు ఫైటర్ జెట్ల గురించి నిజం ఏమిటో చెప్పాలని ప్రధాని మోడీని నిలదీశారు రాహుల్ గాంధీ. 2025, ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడిలో భారత పౌరులు 26 మంది చనిపోయారు. ఈ దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్తాన్?తో పాటు పీవోకేలోని 9 టెర్రరిస్ట్ క్యాంపులపై భారత సైనిక దళాలు మెరుపు దాడులు చేశాయి. ఈ దాడుల్లో పాక్ ఫైటర్ జెట్లను కూడా ఇండియన్ ఆర్మీ ధ్వంసం చేసింది. కానీ పాక్ మాత్రం ఎప్పటిలాగా తన వక్ర బుద్ధి ప్రదర్శించింది. భారత్ చేతిలో చావు దెబ్బ తిన్నప్పటికీ అంతర్జాతీయ సమాజం ముందు పరువు కోసం ఇండియాకు సంబంధించిన ఫైటర్ జెట్లను కూల్చేశామని పాక్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించుకుంది.

కానీ ఆధారాలు మాత్రం చూపెట్టలేకపోయింది. పాక్ ఆరోపణలను భారత్ ఎప్పటికప్పుడూ తిప్పికొట్టింది. ప్రతిపక్ష పార్టీలు కూడా ఆపరేషన్ సిందూర్?లో భారత్ ఎన్ని ఫైటర్ జెట్లు కోల్పోయిందో చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశాయి. ఇండియాకు సంబంధించిన ఒక్క జెట్ కూడా కూలిపోలేదని ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. కానీ తాజాగా ట్రంప్ వ్యాఖ్యలు పాక్, ప్రతిపక్ష పార్టీల మాటలకు బలాన్ని చేకూర్చేలా ఉండటంతో దీనిపై మళ్లీ కొత్త చర్చ మొదలైంది.

## ఆ డబ్బుతో ఐదు పోలవరం ప్రాజెక్టులు కట్టొచ్చు

ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నేడు సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా చోడ వరం నియోజకవర్గంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా, పెంచిన పెన్షన్లను ఇంటివద్దకే అందిస్తున్నామని అన్నారు. ఏపీలో ఐదేళ్లలో ఇచ్చే పెన్షన్ సొమ్ముతో ఐదు పోలవరం ప్రాజెక్టులు నిర్మించవచ్చని, ఇచ్చిన హామీ మేరకు ఎక్కడా రాజీపడకుండా పెన్షన్ అందిస్తున్నామని మంత్రి నిమ్మల వివరించారు. గత ప్రభుత్వ పాలనలో వ్యవస్థలు అస్తవ్యస్తం అయ్యాయని విమర్శించారు. "మూడు రాజధానులు అన్నారు... ఒక్క రాజధాని కూడా కట్టలేదు. రాష్ట్రానికి వచ్చిన కంపెనీలను తరిమేశారు. మద్యం, ఇసుక, మైనింగ్, భూములు... ఇలా అన్నీ కొల్లగొట్టారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆ తప్పులన్నీ సరిదిద్దుతూ వస్తోంది" అని నిమ్మల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మలతో పాటు ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణ, కేఎస్ఎన్ఎస్ రాజు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు తదితరులు పాల్గొన్నారు.


# పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలి.....పిడిఎస్ యు




సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలి.. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు ఆధ్వర్యంలో ఖమ్మం ఉమెన్స్ కాలేజీ నుండి కాల్వ ఒడ్డు వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది... ఈ సందర్భంగా పిడిఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. మస్తాన్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఉద్యమిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ లేక విద్యార్థులు అరిగోస పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం జాప్యం చేయకుండా వెంటనే పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా విద్యార్థులకు ఒరిగింది శూన్యమన్నారు. సాక్షాత్తు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి జిల్లాకు సంబంధించిన వారు ఉన్న విద్యార్థులకు చిల్లి గవ్వ ఇవ్వలేదన్నారు. ఆంధ్ర ప్రాంత నాయకుడు విగ్రహాలకు, అందాల పోటీలకు తమ పార్టీ ప్రజా ప్రతినిధుల కాంట్రాక్టర్లకు వేల కోట్ల రూపాయలు ఇస్తూ విద్యార్థులను పట్టించుకోకపోవడం విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న బాధ్యత తెలియజేసిందన్నారు. టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ లేక విద్యారంగం నాశనం అవుతుందన్నారు. పేద విద్యార్థులకు చదువులు చెప్పేవారు కరువయ్యారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాంట్రాలను గెస్ట్ లెక్చర్లను కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలన్నారు హాస్టల్స్ మరియు గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి కానీ ఈ జిల్లాలో ఉప ముఖ్యమంత్రి ఉండి విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా ఉండటం చాలా చుట్టు చోటు తక్షణ విద్య రంగ సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమస్యను పరిష్కరించిన యెడల పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించారు. కార్యక్రమంలో గాంధీ, అజయ్, శ్రీకాంత్, శ్రీలత, అశ్విన పాల్గొన్నారు

## గోదావరి మంచినీళ్లు అందించాలి.

- కల్వర్టు నిర్మాణంలో పగిలిన మిషన్ భగీరథ పైపులైన్ కు వెంటనే మరమ్మత్తులు చేయాలి..
- సిపిఎం డిమాండ్...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూలై 19, రాజుపేట, ఎమ్మెల్యే కాలనీ, భూదేవి నగర్ కాలనీ, ట్రైబల్ ఎంప్లాయిస్ కాలనీ లకు గత నాలుగు రోజులుగా గోదావరి మంచినీళ్లు సరఫరా ఆగిపోయిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే గోదావరి నీరు అందించాలని కోరుతూ గ్రామ పంచాయతీ అధికారుల కు సిపిఎం స్థానిక ఏరియా కమిటీ వినతిపత్రం అందించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ చర్ల రోడ్డులో గ్రామ పంచాయతీ అధికారులు నిర్మిస్తున్న కల్వర్టు నిర్మాణం సందర్భంగా మిషన్ భగీరథ మెయిన్ పైపులైను పగిలిపోవడంతో గత నాలుగు రోజులుగా రాజుపేట పరిసర ప్రాంత 4 కాలనీలకు గోదావరి మంచి నీరు సరఫరా ఆగిపోయిందని తక్షణమే పగిలిపోయిన మిషన్ భగీరథ పైపులైనుకు మరమ్మత్తులు చేసి గోదావరి మంచినీరు అందించాల ని అధికారులను కోరారు. ఇట్టి విషయంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులను అడగగా గ్రామ పంచాయతీ వారు మెటీరియల్ అందిస్తే తక్షణమే మరమ్మతులు చేపడతామని తెలిపారని అందుకోసం వెంటనే గ్రామపంచాయతీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ అధికారులు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో పగిలిన పైపుకు మరమ్మత్తులు చేసి మంచినీరు అందించాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి,పార్టీ సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, శాఖ కార్యదర్శి జి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## అభివృద్ధి పథంలో భద్రాద్రి కొత్తగూడెం.

- రేడియో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 19, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి వినూత్న ఆలోచనతో, ప్రజలతో నేరుగా పరస్పర చర్య కోసం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం ఉదయం 8:30 గంటల నుండి 9:30 గంటలకు ఆల్ ఇండియా రేడియో కొత్తగూడెం కేంద్రం ద్వారా అభివృద్ధి పథంలో భద్రాద్రి కొత్తగూడెం అనే ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజలకు లైవ్ ఫోన్ కాల్ల ద్వారా కలెక్టర్తో నేరుగా మాట్లాడే అవకాశాన్ని కల్పించడంతో, వివిధ మండలాల నుంచి ఎన్నో ప్రశ్నలు, అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు . ప్రజలు ఆరోగ్యం, విద్య, గ్రామీణ రహదారులు, తాగునీటి సమస్యలు, రేషన్ కార్డుల జారీ, పెన్షన్ జాప్యం, వ్యవసాయ సవాళ్లు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి వంటి కీలక అంశాలను ప్రస్తావించారు.
జిల్లా కలెక్టర్ ప్రతి అంశాన్ని ఆసక్తిగా వినడంతోపాటు, సమస్యలపై తక్షణ స్పందన ఇచ్చారు. కొన్ని సమస్యల పరిష్కారానికి సంబంధించి సంబంధిత శాఖలకు తక్షణం సూచనలు జారీ చేయనున్నట్లు తెలిపారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..
ప్రతి ఒక్కరి అభిప్రాయం ఎంతో విలువైనది. ప్రజల అభ్యర్థనలు, సమస్యలు పాలనకు మార్గదర్శకంగా పనిచేస్తాయి అన్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడే ఈ తరహా కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తూ జిల్లా అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తాం అని తెలిపారు.అలాగే, వ్యవసాయం వ్యర్థం కాదని, అది జీవనాధారం అని కలెక్టర్ స్పష్టం చేశారు. యువత అందరూ ఉద్యోగాల కోసం నిరీక్షించకుండా ఉన్న భూములను సద్వినియోగం చేసుకుంటూ ఆయిల్ ఫామ్, మునగ సాగు, చేపల పెంపకం వంటి ఆధునిక వ్యవసాయ మోడళ్ల ద్వారా యువత ఆర్థికంగా ఎదగాలి అన్నారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలన్నారు.జిల్లాలో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలియజేస్తూ, ప్రతి పౌరుడు జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యుడిగా ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు
ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ హెడ్ కోలిపాక శంకర్ రావు,సిబ్బంది ప్రభాకర్, ఆనంద్,సుమన్,కోటేశ్వర రావు, కట్ట రామకృష్ణ,శ్రీనివాస్ మరియు మహిళా రేడియో జాకీ లు పాల్గొన్నారు

## అంగనవాడి విద్యార్థులకు పలకల వితరణ....



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 19,భద్రాచలం పట్టణంలోని ఏఎంసీ కాలనీ అంగనవాడి కేంద్రంలోని చిన్నారులకు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలకలు అందించారు. ఈ సందర్భంగా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థుల కోసం అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా పట్టణంలోనే అంగనవాడి కేంద్రాలలో చిన్నారులకు పలకల తో పాటు మిఠాయిలు ఆట వస్తువులు అందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలలను సైతం సందర్శించి విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాల కోసం అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒంటరి మహిళలకు ఆర్థిక సహాయంతో పాటు వృద్ధాప్యంలో ఉన్న మహిళలకు నిత్యవసర వస్తువులను అందించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## జర్నలిస్టుకు పదివేల ఆర్థిక సహాయం

- టి యు డబ్ల్యూ జే టిజేఎఫ్ చేయూత

సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం జూలై 19:రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన జర్నలిస్ట్ వెంపటి నాయుడుకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవిలతో కూడిన జర్నలిస్టుల బృందం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.
గత కొన్ని రోజులు క్రితం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించి కుటుంబ సమేతంగా తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మన జ్యోతి, వి ఎన్ బి న్యూస్ ఛానల్ ఖమ్మం ప్రతినిధి వెంపటి నాయుడు తోపాటు అతని కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న టీయూడబ్ల్యూజే (టి జె ఎఫ్) జిల్లా కమిటీ స్పందించి ఖమ్మంలోని శ్రీనివాస్ నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న జర్నలిస్టు వెంపటి నాయుడు నివాసానికి వెళ్లి శనివారం పరామర్శించారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, ఎటువంటి ఇబ్బంది వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ తక్షణ సహాయం కింద



పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని జర్నలిస్టు వెంపటి నాయుడుకు అందజేశారు.
జర్నలిస్టు వెంపటి నాయుడు ను పరామర్శించిన వారిలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శెట్టి రజనీకాంత్, ఉపాధ్యక్షులు టి ఎస్ చక్రవర్తి, వనం నాగయ్య, హరీష్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యల్లమందల జగదీష్, కర్రిషా అశోక్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, నాయకులు , వుల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, పానకాలరావు, గుర్రం మనోజ్, తదితరులు ఉన్నారు.

## ఎస్ ఆర్ కే టి స్కూల్లో ఘనంగా ఆషాడ మాస బోనాలు.

- భక్తి శ్రద్ధలతో బోనమెత్తిన ఎస్ ఆర్ కే టి చిన్నారులు
- అమ్మవారి వేషధారణతో చిన్నారి శాన్వి సహెూజ్
- నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్న పోతురాజులు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 19,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మేధర బస్తి ఎస్ ఆర్ కె టి స్కూల్ లో ఘనంగా ఆషాడ బోనాల. సంబరాలు నిర్వహించడం జరిగింది .చిన్నతనం నుండే విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాల ను తెలియజేసే ఉద్దేశంతో మేదర బస్తి ఎస్సార్ కే టి స్కూల్లో చిన్నారులచే దుర్గమ్మ తల్లికి ఆషాడ మాస బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఎల్కేజీ ,యూకేజీ మొదలు ప్రీమియం తరగతుల విద్యార్థులు తాము ఆరోగ్యంగా ఉండాలి,చదువులు బాగా రావాలని అమ్మ వారికి బోనమెత్తారు.మట్టి కుండల్లో నైవేద్యాన్ని ఉంచి, పసుపు కుంకుమ వేపాకులతో అలంకరించారు .ఎంతో ఉత్సాహంగా భక్తి శ్రద్ధలతో అమ్మలను గన్న అమ్మ శ్రీ దుర్గమ్మవారికి బోనాలను సమర్పించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ హాజరయ్యారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు డైరెక్టర్లు ఘనంగా మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మిని బొకేతో స్వాగతం పలికి బోనాలు ఎత్తుకొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అమ్మవారి వద్దకు స్కూల్ యజమానులతో కలిసి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం జంట నగరాలైన హైదరాబాద్ సికింద్రాబాద్ లలో బోనాల



జాతర అత్యంత పవిత్రంగా జరుగుతుందని అదేవిధంగా ఆషాడ మాసం ఊరురా జరుపుకునే సాంప్రదాయ పండుగ బోనాల పండుగ అని అన్నారు. కొత్తగూడెంలో ఎస్ ఆర్ కె టి స్కూల్లో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు అని పేర్కొన్నారు. రైతు బాగుంటే దేశం బాగుంటుందని అలాంటి రైతుకు పంటలు బాగా పండి సంతోషంగా జీవించేలా చల్లగా చూడమ్మా అంటూ అమ్మవారిని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో అమ్మవారి వేషధారణలో చిన్నారి శాన్వి సహెూజ్, నృత్య ప్రదర్శనలో పోతురాజులు ఆకర్షణీయంగా నిలిచారు. నర్సరీ నుండి మొదలుకొని పదో తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులు టీచర్లు అందరూ కలిసి సంతోషంగా నృత్యాలు చేస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన కాపు సీతాలక్ష్మిని ఎస్ ఆర్ కే టి ప్రధానోపాధ్యారాలు డైరెక్టర్లు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మేధార్ బస్తి ఎస్సార్ కే టి స్కూల్ డైరెక్టర్స్ కోట్ల రామరాజు, గుగులోత్ హతీరామ్, ప్రిన్సిపాల్ స్వర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారులను ప్రలోభాలకు గురి చేయద్దు

ఎమ్మార్వో శ్రీకాంత్

జులై 19 (సీ కే న్యూస్) చేగుంట/చేగుంట మండల్ ఎమ్మార్వో భూభారతి రెవెన్యూ సదస్సుల్లో భాగంగా అర్జిదారులకు చేగుంట తహసీల్దార్ కార్యాలయం నుండి జారీ చేసిన నోటీస్ వైరల్ గా మారింది. అర్జీ దారులు పైరవీకారులని మరియు మధ్యవర్తులని కాకుండా నేరుగా రెవెన్యూ అధికారులను సంప్రదించాలని, రెవెన్యూ అధికారులకు ఎలాంటి ప్రలోభాలకు గురిచేయరాదని సూచనగా అట్టి నోటీసులో పేర్కొన్నారు.



## అప్పు లేదన్నందుకు వైన్ షాప్ క్యాషియర్ పై పెట్రోల్ పోసిన వ్యక్తి అరెస్ట్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / అశ్వాపురం ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 19,అశ్వాపురం మండలం మొండికుంట వైన్స్ షాప్ లో శుక్రవారం రాత్రి క్యాషియర్ తోట వేణు పై పెట్రోల్ పోసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం విపరీతంగా మద్యం సేవించి అప్పు ఇవ్వాలని అడగగా లేదన్నందుకు శుక్రవారం వైన్ షాప్ క్యాషియర్ తోట వేణు పై మొండికుంట గ్రామానికి చెందిన నగునూరు దుర్గాప్రసాద్ అనే వ్యక్తి బాటిల్ లో పెట్రోల్ తీసుకుని వచ్చి అక్కడ ఉన్న వారిపై పోసినట్లు తెలిపారు. ఇట్టి విషయంపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసి శనివారం రిమాండ్ కు తరలించినట్లు అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి తెలిపారు.

## ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన కాన్పు.

- మొదటి కాన్పు లో ఆపరేషన్ అయిన గర్భిణి మహిళా కి నార్మల్ డెలివరీ చేసిన సిబ్బంది.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 19,కరకగూడెం మండలం మద్దెలగూడెం కి చెందిన చీమల లావణ్య ప్రసవం కోసం పుట్టినిల్లు ఇల్లందు మండలం సుదిమల్ల కి వచ్చి నొప్పులతో ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో లో శనివారం పది గంటలకు చేరారు. ఆమెను పరీక్షించిన ప్రసూతి వైద్యురాలు డాక్టర్ ప్రియాంక నార్మల్ డెలివరీ చేసి పండండి మగ బిడ్డ కి పురుడు పోశారు . అయితే మొదటి కాన్పు ఆపరేషన్ కాగా రెండో కాన్పు నార్మల్ డెలివరీ అవడం పట్ల అందుకు వైద్యులు,వైద్య సిబ్బంది చొరవ చూపడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయి. సాధారణంగా మొదటి కాన్పు ఆపరేషన్ చేస్తే రెండోవ కాన్పు కూడా ఆపరేషన్ చేస్తారు కానీ ఇల్లందు సిబ్బంది మొదటి కాన్పు ఆపరేషన్ అయినా కూడా రెండో కాన్పు సుఖప్రసవం / నార్మల్ డెలివరీ చేసి తమ సత్తా చాటారు. నిబద్ధత తో చొరవ తీసుకుని నార్మల్ డెలివరీ కి కృషి చేసిన డాక్టర్ ప్రియాంక , నర్సింగ్ ఆఫీసర్ అనూష ని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ,డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు అభినందించారు .

# స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా ఐదు రోజుల కార్యాచరణ పాటించాలి.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 19,**స్వచ్ఛ సర్వేక్షణ్ 2025 లో భాగంగా గ్రామాల పరిశుభ్రతను పెంపొందించేందుకు ఐదు రోజుల కార్యాచరణను అమలులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఆయన స్వచ్ఛ సర్వేక్షణ్ పై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలలో స్వచ్ఛత పెంపొందించేందుకు స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం కింద ప్రతి వారం ఐదు రోజుల కార్యాచరణను పాటించాలని సూచించారు. సోమవారం రోజున బహిరంగ ప్రదేశాలు, కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు వంటి ఖాళీ ప్రదేశాల్లోని పిచ్చి మొక్కలను తొలగించి, వాటి స్థానంలో ప్రజలకు ఉపయోగపడే మొక్కలను నాటాలని ఆదేశించారు. మంగళవారం తడి చెత్త%-%పొడి చెత్త వేరు చేయడం వల్ల లాభాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఇక నుంచి ప్రతి మంగళవారం శు క్రవారం రోజుల్లోనే పొడి చెత్తను సేకరించాలని తెలిపారు. బుధవారం రోజున ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో పనికిరాని వస్తువులను తొలగించడం, నీటి నిల్వలు లేకుండా చూసేలా చర్యలు తీసుకోవడం, నీటి నిలువుదల చోట్ల ఇంకుడు గుంతలు త్రవ్వే పనులు చేయాలని సూచించారు. గురువారం రోజున డ్రైనేజీల శుభ్రత, దోమల నివారణకు మందుల పిచికారీ, కమ్యూనిటీ మరుగుదొడ్ల శు భ్రత చేపట్టాలని చెప్పారు. శుక్రవారం ప్రతి ఇంటి ఆవరణంలో మరుగుదొడ్ల శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో ఇండ్లలో మరుగుదొడ్ల వాడకం, తడి%-%పొడి చెత్త వేరు చేయడం, కంపోస్టు షెడ్ల నిర్వహణ, మురుగు నీటి ప్రవాహం, పారిశుద్ధ్యం వంటి అంశాలను పరిశీలిస్తారు. ఐదు రోజుల కార్యాచరణ ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత పాటించడం మరింత సులభతరం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

రానున్న బుధవారం లోపు ప్రతి గ్రామ పంచాయతీ లో మ్యాజిక్ సోక్ పిట్లు పూర్తిగా నిర్మించాలి. అలాగే, పిచ్చి మొక్కల నుండి వచ్చిన వ్యర్థాలతో బయోచార్ తయారు చేసి, దానిని మరుగునీటి శుభ్రత, దోమల నివారణకు ఉపయోగించవచ్చని సూచించారు. ప్రతి గ్రామంలో ఏబీసీడి డ్రైవ్‌ల పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వనమోత్సవ లక్ష్యాలను కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు..

- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్
- అన్ని పథకాల అమలు మహిళల పేరునే
- వైరా నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/ వైరా, జూలై -19:**మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, వైరా మార్కెట్ యార్డ్ లో శనివారం నిర్వహించిన వైరా నియోజకవర్గ ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని పథకాలు మహిళల పేరునే అమలు చేస్తున్నదని తెలిపారు. మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరంట్, వడ్డీ లేని రుణాలు, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం, రైతు రుణమాఫీ, రైతు భీమా, రైతు భరోసా, రాజీవ్ ఆరోగ్య శ్రీ తో 10 లక్షల వరకు ఉచిత వైద్యం లాంటి ఎన్ని కార్యక్రమాలు చేపట్టామన్నారు.

వైరా నియోజకవర్గంలో 200 కోట్లతో సిమెంట్ రోడ్డులు నిర్మించామన్నారు. రాజీవ్ కెనాల్ ద్వారా సాగునీరు అందిస్తున్నామన్నారు. రూ. 125 కోట్లతో యంగ్ ఇండియా స్కూళ్ళు, వంద పడకల ఆసుపత్రి లాంటి అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందజేస్తామన్నారు.

వైరా నియోజకవర్గ పరిధిలో మహిళల ఆర్థికాభివృద్ధి కి 15 స్త్రీ టీ సెంటర్లు, షీరాక్స్ సెంటర్లు 3, ఆర్టీసీ అద్దె బస్సులు 5, వివిధ రకాల యూనిట్ లు మహిళా సంఘాలకు అందజేశామన్నారు.

వైరా నియోజకవర్గ పరిధిలో 702 మహిళా సంఘాలకు 77.05 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. 4.83 కోట్ల 26 వేల రూపాయలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేశామన్నారు. ప్రమాద భీమా క్రింద 60 లక్షలు, 42 లక్షల లోన్ భీమా మంజూరు చేశామన్నారు.

నియోజకవర్గ పరిధిలో కొత్తగా 3855 రేషన్ కార్డులు జారీచేసినట్లు, 10882 మంది సభ్యులను కొత్తగా చేర్చడం జరిగినట్లు తెలిపారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఏప్రిల్, 2024 నుండి సెప్టెంబర్, 2024 వరకు వైరా నియోజకవర్గ పరిధిలోని 3796 సంఘాలకు 37960 మంది సభ్యులకు 4.24 కోట్లు వడ్డీ లేని రుణాలు ఇచ్చామన్నారు. మహిళా క్యాంటీన్ లు, స్త్రీ టీలు మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు, ఇసుక రీచ్ ల నిర్వహణ, షీరాక్స్ కేంద్రాలు, యూనిఫామ్ స్టిచ్చింగ్, కామన్ సర్వీస్ సెంటర్లు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలల అభివృద్ధి పనులతో ఆర్థికంగా నిలద్రొక్కుకొని, అంచెలంచెలుగా ఎదిగేటట్లు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు.

కొత్త రేషన్ కార్డుల క్రింద జిల్లా వ్యాప్తంగా 19690 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు, కొత్తగా 62428 మంది కుటుంబ సభ్యులను రేషన్ కార్డుల నందు నమోదు చేసినట్లు అదనపు కలెక్టర్ అన్నారు.

కార్యక్రమంలో వడ్డీ లేని రుణాలు, లోన్ భీమా, ప్రమాద భీమా, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిఆర్డీవో సన్యాసయ్య, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, అదనపు డిఆర్డీవో జయశ్రీ, వైరా మునిసిపల్ కమీషనర్ వేణు, నియోజకవర్గ తహసీల్దార్ లు, ఎంపిడివో లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో రక్షణను అనుక్షణం పర్యవేక్షించాలి.

- ఎస్ ఓ టు జీఎం శ్రీనివాస చారి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 19,**

పైలెట్ కాలనీ ఎంవిటీసీ శిక్షణ కేంద్రం నందు 07.07.2025 నుండి 19.07.2025 వరకు రెండు వారాల పాటు ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ల స్ట్రక్చర్ ట్రైనింగ్ శిక్షణ తరగతులు ముగింపు సమావేశం శనివారం నిర్వహించబడినది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్వో టుజియం శ్రీనివాస చారి మాట్లాడుతూ... పని ప్రదేశాలలో సూపర్వైజర్ల విధి నిర్వహణ ఎంతో బాధ్యతతో కూడుకున్నది. క్షేత్రస్థాయిలో కార్మికులు పనిలో రక్షణ పరికరాలు ధరించి రక్షణ పరిధిలో పనిచేసేలా కనిపెట్టడంతోపాటు పని ప్రదేశంలో ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాలను ముందుగానే పసిగట్టి ప్రమాదాలను నివారించగలగాలి. సింగరేణి యాజమాన్యం ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ల డ్యూటీ యొక్క ప్రాముఖ్యతని గుర్తించి ఇలాంటి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. ఈ శిక్షణ తరగతులు ద్వారా నేర్చుకున్న అత్యాధునిక సాంకేతిక రక్షణ పద్ధతులను తమ తమ విధులలో కచ్చితంగా పాటిస్తూ దాము పనిచేసే గనితో పాటు మణుగూరు ఏరియాలో ప్రమాదాలు ఎప్పటికీ సున్నా స్థాయిలో ఉండేలా నిబద్ధతతో కూడిన వృత్తి నైపుణ్యత ప్రదర్శించాలని ఎస్ పోర్ట్ జిఎం శ్రీనివాస చారి సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి వెంకట రామారావు, డీజీఎం పర్సనల్ ఎస్ రమేష్, డీజీఎం కె సి హెచ్ పీ మదన్ నాయక్, గుర్తింపు సంఘం నాయకులు వై రామ్ గోపాల్, ప్రాతినిధ్య సంఘం నాయకులు షాబుద్దీన్, ఎంవిటీసీ మేనేజర్ నాగేశ్వరరావు, అడిషనల్ మేనేజర్ రామకృష్ణ, వీటీసీ అధ్యాపకులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు

# భూ భారతి సమస్యలపై నేరుగా ఎమ్మార్వో కార్యాలయంలో సంప్రదించగలరు



తాసిల్దార్ శ్రీకాంత్

**జూలై 19 (సి కే న్యూస్) చేగుంట/** చేగుంట మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో రైతులు భూభారతి చట్టం 2025, భూ భారతి రూల్స్ 2025 లోని( సెక్షన్ 4 (03), సెక్షన్ 8, కింద, భూభారతిలో సమస్యలపై ఆర్జీలు పెట్టుకున్న వ్యక్తులు, వారికి రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందిన తొమ్మిది రోజుల లోపల, తమ దగ్గర ఉన్న ఆధారాలతో సహా, అఫిడవిట్, ను జతచేస్తూ, పట్టాచేయు విషయం పైన గాని, పట్టా చేయుటకు అభ్యంతరము తెలుపుతూ, ఇతర ఏ రకమైన అభ్యంతరములు ఉన్నచో, రాతపూర్వకంగా రెవెన్యూ డివిజనల్ అధికారి, కార్యాలయంలో అందజేయవలసిందిగా వారు తెలిపారు, నోటీసులు అందిన ఎవరైనా అర్జీదారులు, పై విషయంపై స్పందించలేని ఎడల తమ దగ్గర అందుబాటులో ఉన్న రికార్డులను అనుసరించి చట్టంలోని నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అర్జీదారులు భూ సమస్యలపై, పైరవికారులను, మధ్యవర్తులను, సంప్రదించకుండా, ఎలాంటి ప్రలోభాలకు, లోను కాకుండా రెవెన్యూ కార్యాలయంలో అధికారులను సంప్రదించవలసిందిగా, అవసరమైతే నేరుగా చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్ ను సంప్రదించగలరని కోరారు

# శ్రీ మహంకాళి అమ్మవారికి కళాశాలతో అభిషేకం





**జూలై 19 (సీ కే న్యూస్) చేగుంట/** చేగుంట మండల కేంద్రంలో శ్రీ శ్రీ మహంకాళి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. 19వ తేదీ నుంచి ప్రారంభమైనాయి. ఇందులో భాగంగా 19వ తేదీ రోజున ఉదయం గణపతి హెూమం నిర్వహించిన అలాగే 108 మంది ముత్తైదువులచే 108 కలశములతో టపాకాయలు కాలుస్తూ నృత్యాలు చేస్తూ స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి మహంకాళి అమ్మవారి దేవాలయం వరకు ఊరేగింపుగా వచ్చి మహంకాళి దేవాలయంలో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి ఆలయ కమిటీ ప్రెసిడెంట్ ఉసికె శ్రీనివాస్ మాట్లాడుతూ ఈరోజు మొదటి రోజు అమ్మవారికి 108 కళాశాలతో వచ్చి వివిధ గంగా జలాలతో ఉత్సవ మూర్తికి అభిషేకం చేశారు. అమ్మవారి కృపాకటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలు కూడా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు వారు తెలిపారు. రెండవ రోజు ఆదివారం నాడు అమ్మవారికి బోనాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. మూడవరోజు సోమవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, అలాగే సాయంత్రం ఫలహారం బండి నిర్వహించడం జరుగుతుందని మంగళవారం కూడా అలారం బండి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఉసికె శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, అయిత పరంజ్యోతి, ప్రధాన అర్చకులు పోరండ్ల రాఘవేంద్ర శర్మ, మహంకాళి దేవస్థానం కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# తల్లి మరణానికి చిన్న కూతురు తలకొరివి పెట్టిన దీనస్థితి..



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 19.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని నరసాపురం గ్రామంలో కావటి ఉప్పలమ్మ అనారోగ్యం చేత మరణించినారు, ఆమెకు కొడుకులు లేనందున వారసులు లేనందున ఆమెకు నలుగురు కూతుర్లు ఉండడం వలన, చిన్న కూతురు సంతోష తల కొరివి పెట్టినారు,ఈ చివరి అంతిమయాత్రలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ గ్రామర్ పాఠశాలలో బోనాల పండుగ సంబురాలు...



**పెబ్బేరు జూలై19 (సి కే న్యూస్)**ఆషాఢ మాసం బోనాల పండుగ సందర్భంగా శనివారం పాఠశాలలో బోనాల పండుగ సంబురాలు మరియు బ్లు డే యాక్టివిటీ నిర్వహించారు. పెబ్బేరు పట్టణంలోని బ్రిలియంట్ గ్రామర్ పాఠశాలలో విద్యార్థినులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం ప్రతిబింబెంచేలా బోనాలను అలంకరించి గ్రామదేవతలకు సమర్పించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో జానపద గేయాలకు విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం నృత్యాలు చేసి బోనాల పండుగ సందడి చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మోషన్ ఒలింపియాడ్ స్కూల్ లో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు

**సి కె న్యూస్ ప్రతినిధి లింగంపల్లి, జూలై 19:** చందానగర్‌లోని మోషన్ ఒలింపియాడ్ స్కూల్ ప్రాంగణంలో శనివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో మరియు సాంస్కృతిక వైభవంతో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవంలో విద్యార్థులు పోతురాజు, మహాకాళి వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంప్రదాయ దుస్తుల్లో పరిమళించిన విద్యార్థుల నృత్యాలు, పాటలు, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి.

ఈ కార్యక్రమానికి స్కూల్ ఛైర్మన్ శ్రీ ఉదయ్ రెడ్డి గారు ముఖ్య అతిథి గా విచ్చేశారు, తెలంగాణ లో బోనాల పండుగ యొక్క విశిష్టత గురించి ప్రసంగించారు, పిల్లలను అభినందించారు. స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ సునీత గారు బోనాల పండుగ గురించి వివరంగా వివరిస్తూ, ఇది మన పూర్వీకుల ఆచారాలను తెలియజేసే గొప్ప వేడుక అని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులను బహుమతులతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హాజరై పిల్లల ప్రతిభను మెచ్చుకున్నారు. బోనాల వేడుకలు స్కూల్ వాతావరణాన్ని ఓ ఆధ్యాత్మిక మహోత్సవంగా మార్చాయి





## ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో రూ.26 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- లబ్ధిదారులకు అందజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి
- పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్




**సి కె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం: ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్) నుంచి రూ. 26 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు శనివారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తో కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 80 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంపీ ప్రత్యేక శ్రద్ధతో వేగవంతంగా చెక్కులు మంజూరవుతున్నాయని అన్నారు. పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోందని చెప్పారు. అర్హులంతా సీఎంఆర్ఎఫ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు పరికపల్లి శ్రీను, కాంపాటి వెంకన్న, ఎయిర్ టెల్ నరసింహారావు, షేక్. మాజీద్, మెండే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా.అడిషనల్ కలెక్టర్



**జూలై 19, (సికేన్యూస్) చేగుంట/** మెదక్ జిల్లా మసాయిపెట్ మండల పరిధిలోని పోతన్ పల్లి గ్రామంలో ఉన్న ఉన్నత ప్రభుత్వ పాఠశాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ , ఆకస్మిక తనిఖీ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , పాఠశాలను ఉపాధ్యాయులు,చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారి పై,ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులచే, ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి,విద్యార్థుల అభివృద్ధికి బాటలు వేయాలని,,ప్రైవేట్ విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వంద మందికి అన్న ప్రసాద వితరణ



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై 19:**ఖమ్మం నగరంలోని 11వ డివిజన్ వరదయ్య నగర్ లో శనివారం లయన్స్ క్లబ్ ఖమ్మం ఆధ్వర్యంలో నిరుపేదలకు, కష్టజీవులకు, శ్రామికులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కే జగదీష్ బాబు, జోన్ చైర్మన్ డాక్టర్ బి.ఎస్.రావు, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దుర్గా నాగేశ్వరరావు, ట్రెజరర్ కృష్ణమూర్తి, లయన్ కొంకిమళ్ల విశ్వేశ్వరరావు, డాక్టర్ డి పి సి రావు, వి వెంకయ్య, వి హనుమంతరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షులు డాక్టర్ కే జగదీష్ బాబు, డా.బీఎస్ రావు తదితర ప్రముఖులు మాట్లాడుతూ.... అన్నదానం మహాదానం అన్నారు. సమాజంలో అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నారు. ప్రపంచంలో ఎవరూ ఆకలి చావులకు గురి కాకూడదని లయన్స్ క్లబ్ భావిస్తుందన్నారు. అందుకే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం చేయడం ఒక ప్రధాన కర్తవ్యం గా భావిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజ హితం కోసం ఎదుటివారిని ఆదుకునేందుకు తమ వంతుగా కృషి చేయాలన్నదే లయన్స్ క్లబ్ ప్రధాన కర్తవ్యం అని వారు అన్నారు. పేదలకు అన్నదానం చేయడం తమకు ఎంతో ఆనందం కలిగించిందని వారు తెలిపారు. రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి లయన్స్ క్లబ్ సేవలను ప్రజలకు చేరువ చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన సిపిఐ మహాసభలు

- అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన పువ్వాడ
- అరుణవర్ణమైన మధిర పుర వీధులు

**సికే న్యూస్ ప్రతినిధి /మధిర :** సిపిఐ ఖమ్మం జిల్లా 23వ మహాసభలు శనివారం పోటుప్రసాద్ నగర్(రెడ్డి గార్డెన్స్) లో ఘనంగా ప్రారంభమయ్యాయి. 20 మండలాలతో పాటు ఖమ్మం నగరం, మూడు మున్సిపాలిటీలకు ప్రాతినిధ్యం వహిస్తూ 600 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ప్రతినిధులంతా ఎర్రచొక్కాలు, ఎర్ర చీరలు -ధరించి రావడంతో మహాసభ ప్రాంగణం అరుణ వర్ణాన్ని పులుముకుంది. ఉ.8 గం. నుండే ప్రతినిధుల -నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. మహాసభలో ప్రారంభ సూచికగా సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్సి పువ్వాడ నాగేశ్వరరావు అరుణపతాకాన్ని ఆవిష్కరించగా, అమరవీరుల స్మారక జ్యోతిని -మహ్మద్ మౌలాన జోహార్ జోహార్ అనే నినాదాల నడుమ ప్రారంభించారు. గత మహాసభలు జరిగిన వైరా నుండి అఖిలభారత యువజన సమాఖ్య కార్యకర్తలు అమర జ్యోతిని తీసుకురాగా, సిపిఐ నాయకులు ఆ జ్యోతి ని అందుకున్నారు. మహాసభల ప్రారంభం కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు, ఎంఎల్సి నెల్లికంటి సత్యం, సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా తదితరులు పాల్గొనగా, సంతాప తీర్మాణాన్ని సిద్దినేని కరుణ కుమార్ ప్రవేశపెట్టారు. మహాసభల -ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా వ్యవహరించిన కర్నాటి రామ్మోహన్ రావు అధ్యక్షోపాన్యాసాన్ని చేశారు. కార్యదర్శి నివేదికను జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ప్రవేశపెట్టారు. సభ ప్రారంభానికి ముందు -అధ్యక్ష వర్గం తీర్మాణాల కమిటీ మహాసభల స్టీరింగ్ కమిటి అర్హతల కమిటి మినిట్స్ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతినిధుల ఆమోదాన్ని తీసుకున్నారు. రెండ్రోజుల పాటు జరగనున్న సభల్లో తొలిరోజు పలు తీర్మాణాలు ఆమోదం పొందాయి. వివిధ మండలాలు, పట్టణ బాధ్యులు కార్యదర్శి నివేదికపై చర్చల్లో పాల్గొన్నారు. అధ్యక్ష వర్గంగా జమ్ముల జితేంధర్ రెడ్డి, మందడపు రాణి, అజ్మీరా రామ్మూర్తి, దొండపాటి రమేష్, మేకల శ్రీనివాసరావు, ఎంగల ఆనందరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘ అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి రామ్మోహన్ రావు, కార్యదర్శి బెజవాడ రవి, బాధ్యులు ఊట్ల కొండలరావు, ఎంఎ రహీం తదితరులు పాల్గొన్నారు.



# విప్లవకారులు మృతదేహాలకు భయపడుతున్న బిజేపి

- హామీలు నెలవేర్చకుంటే పోరుబాటే
- సమాజాన్ని కాపాడేది కమ్యూనిస్టులే
- సిపిఐ జిల్లా మహాసభల్లో కూనంనేని

**సికే న్యూస్ ప్రతినిధి/ఖమ్మం:** విప్లవకారుల మృతదేహాలకు బిజేపి నేతలు భయపడుతున్నారని, హతమార్చిన తర్వాత మృతదేహాలను కుటుంబీకులకు ఇచ్చేందుకు జంకుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు -తెలిపారు. మరణించిన తర్వాత కూడా విప్లకారులు ప్రజలను చైతన్యవంతులను చేస్తారనే భయంతో బిజేపినేతలు జంకుతున్నారని, విప్లకారులను లేకుండా చేయడం ఎవరితరం కాదన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా 23వ మహాసభలు శనివారం మధిర నియోజకవర్గ కేంద్రంలోని పోటు ప్రసాద్ నగర్ (రెడ్డి గార్డెన్స్) లో ఘనంగా ప్రారంభమయ్యాయి. మహాసభలకు ముందు పార్టీ పతాకాన్ని సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు -ఎగురవేశారు. మృతవీరుల స్మారక స్థూపాన్ని రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ బిజేపి నేతలు మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రశ్నించే వారిని లేకుండా చేయాలని చూస్తున్నారని, ఈ క్రమంలోనే మావోయిస్టులను తుదముట్టిస్తామని అమితా లాంటివారు ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. ప్రజలపక్షాన పనిచేసే కమ్యూనిస్టులను లేకుండా చేయడం ఎవరి తరం కాదని, కమ్యూనిస్టు సిద్ధాంతం -విశ్వవ్యాపితమైన సిద్దాంతాన్ని ప్రతిపాదించిన కారల్ మార్క్స్ ఆయనకు సహకరించిన ఎంగిల్స్ అమలు చేసిన లెనిన్ ప్రపంచ మానవాళికి కొత్త వెలుగులునిచ్చారన్నారు. సమాజహితం కోరే కమ్యునిస్టుల అవసరం పెరుగుతోందని ఆయన తెలిపారు. ప్రపంచంలో సగం జనాభా కమ్యూనిస్టుల పాలనలోనే ఉన్నారని, దామాషా పద్ధతిలో ఎన్నికలు నిర్వహిస్తే భారత దేశంలో కూడా ఘననీయమైన స్థానాలు దక్కుతాయని ఆయన తెలిపారు. బూర్జువా పార్టీల అంతిమ లక్ష్యం అధికారమేనని, కమ్యూనిస్టులకు మాత్రం ప్రజాభ్యుదయం సమాజమార్పు, ఆర్థిక అసమానతలులేని సమాజ నిర్మాణమే లక్ష్యం అన్నారు. -దోపిడీకి వ్యతిరేకంగా పురుడుపోసుకున్న కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగానే అనేక చట్టాలు రూపొందాయని, సంక్షేమం అమలవుతోందని, ఇప్పుడు బిజేపి ఆ చట్టాలను రద్దు చేసేందుకు ప్రయత్నిస్తుందని కూనంనేని తెలిపారు. ప్రజలపక్షాన కమ్యూనిస్టులు బహుముఖ పోరాటాలకు సిద్ధం కావాలని మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఐఖ్యం కావాలని పిలుపునిచ్చారు. అప్పులున్నాయని రాష్ట్ర ప్రభుత్వం హామీలు అమలు చేసేందుకు జాప్యం చేస్తే సిపిఐ పోరుబాట పట్టక "తప్పదని ఆయన హెచ్చరించారు. మాజీ భారతప్రధాని మన్మోహన్ సింగ్ మాదిరి అప్పుల నుంచి బయటబడే మార్గాలను అన్వేషించాని, సంక్షేమం, అభివృద్ధి విషయంలో నానిచివేత దోరణి మానుకోవాలన్నారు. స్థానిక ఎన్నికల్లో తమ బలానికి అనుగుణంగా పొత్తులు కుదిరితే కలిసిపోటీ చేస్తామని, లేదంటే ఒటరిపోరుతో తమ సత్తా చాటుతామన్నారు. పార్టీ సభల్లో విప్లవ కార్యచరణతో ముందుకుసాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఓటమి తర్వాత కొందరు నాయకులు వేరుదారులు -వెతుక్కుంటారని, అదే దారిలో బిఆర్ఎస్ కవిత పయణిస్తోందని ఆయన తెలిపారు. ప్రజల మధ్య ఉండే కమ్యూనిస్టుల -అవసరం పెరుగుతోందని, అందుకు అనుగుణంగా ప్రజల పక్షాన నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




**చారిత్రిక పోరాటాలు సిపిఐ సొంతం ఎంఎల్సి నెల్లికంటి: స్వాతంత్ర్యానంతరం అనేక చారిత్రక పోరాటాలకు కమ్యూనిస్టు** పార్టీ నేతృత్వంవహించిందని ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా ఉద్యమ కేంద్రంగా భాసిల్లిందని సిపిఐ రాష్ట్ర నాయకులు, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం తెలిపారు. సిపిఐ మహాసభల్లో ఆయన మాట్లాడుతూ నాడు సంపూర్ణ స్వాంత్ర్యానికి కమ్యూనిస్టులే పిలుపునిచ్చారని, ఆ నాటి నుండి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతునిచ్చిన జాతీయ పార్టీగా సిపిఐ ఖ్యాతి గడించిందన్నారు. వందేళ్లలో అనేక ప్రజా ఉద్యమాలను నిర్వహించామని, సుదీర్ఘ పోరాటాలు కమ్యూనిస్టు పార్టీని చిరస్థాయిగా నిలిపాయని ఆయన తెలిపారు. సంస్థాగత నిర్మాణంలో భాగంగా మాహసభలను నిర్వహించుకుంటున్నామని, ఈ సభల్లో భవిష్యత్ కార్యక్రమాలపై విస్తృత చర్చ జరగాలని ఆయన కోరారు. బిజేపి రామ జంపం చేస్తోందని, కానీ అయోధ్యలో ప్రజలు బిజేపిని ఓడించారని గుర్తు చేశారు. నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఈనెల 9న జరిగిన సార్వత్రిక -సమ్మెకు అపూర్వ మద్దతు లభించిందన్నారు. నూతన సాగు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలకు బిజేపి తలవంచక తప్పదలేదని ఆయన తెలిపారు. లౌకికవాదనం, సోషలిస్టు మొదలైన పదాలను రాజ్యాంగం నుండి తొలగించేందుకు బిజేపి కుట్ర చేస్తోందన్నారు. ఆ కుట్రలు, మతోన్మాదం, కార్పోరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని నెల్లికంటి పిలుపునిచ్చారు. కమ్యూనిస్టుల పోరాటాలు మాత్రమే ప్రజలకు హక్కులు సాధించి పెడతాయని ఆయన స్పష్టం చేశారు. జమ్ముల జితేందర్ రెడ్డి, మందడపు రాణి, అజ్మీరా రామ్మూర్తి, దొండపాటి రమేష్, మేకల శ్రీనివాసరావు, ఎంగల ఆనందరావు అధ్యక్ష వర్గంగావ్యవహరించిన ఈ మహాసభలో సిపేట జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, షాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రా బాబు, ఎస్ కే జానిమియా ఏపూరి లతాదేవి కొండపర్తి గోవిందరావు సిద్దినేని కర్ణకుమార్ ఆహ్వానసంఘం బాధ్యులు కర్నాటి రాంమోహన్ రావు బెజవాడ రవిబాబు యం ఎ రహీమ్ వూట్ల కొండలరావు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం...

**సమాజం పురోగమనానికి శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు సాగుదాం.**

**ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవేటి సరళ పిలుపు.**


**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం.** అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం రెండవ రోజు రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ గారు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చే ముందు 100 రోజుల్లో నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తానని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, నిరుద్యోగాన్ని రూపుమాపుతానని ,నల్లధనాన్ని వెలికి తీస్తానని, బేటి పడావో బేటి బచావో నినాదాలతో స్వచ్ఛభారత్ మేక్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా, నినాదాలతో అధికారంలోకి వచ్చిందని కానీ నేడు ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని అమ్మేసిందని నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని, ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేశారని, అంబానీకి అదానికి దోచిపెడుతున్నారని అన్నారు. రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక చట్టాలు తెచ్చి రైతులను కార్మికులను అనేక బాధలకు గురిచేసారని ఆమె అన్నారు .మోడీ మతోన్మాద విధానాలతోటి కులాల మధ్యన, మతాల మధ్యన ,విభజన తెచ్చి సమాజ తిరోగమనానికి పాల్పడుతున్నాడని ఆమె విమర్శించారు. నేటి సమాజం మూఢనమ్మకాలు అశాస్త్రి ఆలోచనలతో ఉన్నదని మహిళలు శాస్త్రీయ ఆలోచనలతో సమాజాన్ని ముందుకు నడిపించాలని దోపిడీ సమాజాన్ని మార్చాలని ఆమె మహిళలకు విజ్ఞప్తి చేశారు .అనేక సంవత్సరాలుగా పురుషాధిక్య సమాజంలో మహిళలు రెండవ తరగతి పౌరులుగా ఉంటూ దోపిడీకి, వెట్టిచాకిరికి, గురవుతున్నారని ఆమె అన్నారు. ఇంట, బయట, శ్రమ చేసే మహిళలకు సమాజంలో గౌరవం లేదన్నారు. దోపిడి పాలకుల విధానాల వల్ల మహిళలకు రక్షణ లేదన్నారు. ఆదాయం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మద్యం, పబ్బులు, అసాంఘిక కార్యక్రమాలను, ప్రోత్సహిస్తూ మహిళలపై హింస పెరగడానికి అత్యాచారాలు జరగడానికి కారణం అవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు . నేడు భారతదేశంలో 1000 మంది పురుషులకు 934 మంది మాత్రమే మహిళల రేషియో ఉందని మహిళలు తగ్గుదల వల్ల భవిష్యత్తులో అత్యాచారాలు ,అత్యలు పెరిగే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. మహిళా సాధికారికకు ప్రభుత్వాలే చట్టాలు చేసి అమలు చేయాలని ఆమె అన్నారు . రోజురోజుకు ఆంక్షలు వల్ల మహిళల శాతం తగ్గుతుందని ఆడపిల్లలను కంటే కష్టాలు ఉంటాయని పురిటిలోనే చంపేస్తున్న



సందర్భాలను నేటి సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి అయినా క్రమంలో కూడా చూస్తున్నాం. వింటున్నాం ఇది మారాలి. దీనికి ప్రతి మహిళ ఇంటి నుండే పోరాటాలను ప్రారంభించాలని ఆమె అన్నారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు తక్షణం అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అనేక వాగ్దానాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని వాగ్దానాలు అన్ని అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళలందరికీ ప్రతి నెల 2500 రూపాయలు హామీని వెంటనే అమలు చేయాలని అన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని , ఇళ్ల స్థలాలు లేని వారికి ప్రభుత్వమే ఇల్లు కట్టివ్వాలని ఆమె అన్నారు. బంగారు తల్లి పేరుతో పుట్టిన ప్రతి ఆడబిడ్డకు ఆర్థిక సాయం అందిస్తానన్న హామీని అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. రద్దు చేసిన గ్యాస్ సబ్సిడీని కొనసాగించాలన్నారు.

మద్యం బెల్ట్ షాపులను రద్దు చేయాలన్నారు. అనంతరం మూఢనమ్మకాలు ,శాస్త్రియ ఆలోచన క్లాసును అలవాల నాగేశ్వరావు బోధించారు. భవిష్యత్ కర్తవ్యాలను సంఘం రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి బోధించారు. ఈ క్లాసులకు సంఘం జిల్లా కార్యదర్శి బండి పద్మ గారు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు రమణ, ఆఫీస్ బేరర్స్ ఎండి మెహ్రూనీసాభేగం పి.నాగసులోచన, పి ప్రభావతి ,పి సుమతి, శీలం కరుణ కే అమరావతి ,జి సునీత, జి రజిత, బెల్లం లక్ష్మి, ఐద్వాజిల్లా, మండల,నాయకురాలు పాల్గొన్నారు

# ఇంకా ఐసీయూలోనే పాక్ ఎయిర్ బేస్ లు... లేటెస్ట్ నోటమ్ ఇదే!



జమ్మూ కశ్మీర్ లోని పహల్గాంలోని బైసరన్ లోయలో ఆహ్లాదంగా గడుపుతున్న పర్యాటకులపై ఉగ్రమూకలు దాడి చేసి నరమేథం సృష్టించిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దీంతో.. తొలుత ఉగ్రమూకలకు, తదుపరి పాక్ కు ముచ్చెమటలు పట్టించింది. అయితే.. నాడు భారత్ కొట్టిన దెబ్బకు పాక్ ఇంకా రిపేర్లు చేసుకుంటూనే ఉందనే విషయం తాజాగా తెరపైకి వచ్చింది. అవును... పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఉగ్రవాదులపై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో 9 ఉగ్ర శిబిరాలతోపాటు సుమారు 100 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఈ సమయంలో తగుదునమ్మా అంటూ పాక్ సైన్యం రంగంలోకి దిగింది.. దీంతో భారత సైన్యం క్షిపణులతో విరుచుకుపడింది. పాక్ లోని కీలక ఎయిర్ బేస్ లను ధ్వంసం చేసింది.

ఈ విధంగా నాడు భారత్ కొట్టిన దెబ్బ నుంచి పాకిస్థాన్ ఇంకా కోలుకోలేదని తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ జరిగి సుమారు రెండు నెలలు దాటినా.. రహీమ్ యార్ ఖాన్ ఎయిర్ బేస్ వద్ద ఉన్న ఒకే ఒక్క రన్ వే ఇప్పటికీ అందుబాటులోకి రాలేదు. దీంతో... ఆ విమానాశ్రయ మూసివేతను మూడోసారి పొడిగించింది పాకిస్థాన్. ఈ మేరకు తాజాగా నోటమ్ విడుదల చేసింది. ఇందులో భాగంగా.. ఆగస్టు 5 వరకు రహీమ్ యార్ ఖాన్ ఎయిర్ బేస్ వద్ద ఉన్న రన్ వే మూసివేసి ఉంటుందని తెలిపింది. అయితే ఆ మూసివేతకు గల కారణాలు మాత్రం వెల్లడించలేదు. వాస్తవానికి మే 10న భారత్ దాడి చేసిన నేపథ్యంలో తొలి నోటమ్ జారీ అయింది. దాంతో పంజాబ్ ప్రావిన్స్ లో ఉన్న ఈ ఎయిర్ బేస్ ఒక వారం రోజుల పాటు అందుబాటులో ఉండదని మాత్రం చెప్పింది. ఆ తర్వాత జూన్ 4న రెండో నోటమ్ జారీ చేసింది. అందులో... ఎయిర్ బేస్ మూసివేతను జులై 4 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ క్రమంలో తాజా నోటమ్ లో దాన్ని.. ఆగస్టు 5 వరకూ మూసివేస్తున్నట్లు వెల్లడించింది. ఇలా వరుస పొడిగింపుల వేళ.. భారత్ ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాక్ ఇంకా కోలుకున్నట్లు లేదనే చర్చ బలంగా జరుగుతోంది.

కాగా... ఈ ఎయిర్ బేస్ గురించి భారత ప్రధాని నరేంద్ర మోడీ కూడా ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... భారత్ దెబ్బకు పాకిస్థాన్ లోని రహీమ్ యార్ ఖాన్ ఎయిర్ బేస్ ఐసీయూలో ఉందని రాజస్థాన్ లోని ఓ సభలో ఆయన ఎద్దేవా చేశారు. ఈ క్రమంలో తాజాగా.. ఆ ఎయిర్ బేస్ ఇంకా ఐసీయూలోనే ఉన్నట్లు తెలుస్తోంది.

## కేటీఆర్ కోసం కేసీఆర్ మౌనవ్యూహం!

# కవిత సంగతి ఏంటో?



తెలంగాణలోని ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. పార్టీపై పట్టు కోసం అధినేత కేసీఆర్ కుమారుడు, కుమార్తె మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతోంది. అయితే ఈ విషయంపై అధినేత కేసీఆర్ వ్యూహాత్మక మౌనం పాటిస్తున్నట్లు చెబుతున్నారు. కానీ, పరిస్థితులను గమనిస్తే కుమారుడు కేటీఆర్ కి పగ్గాలు అప్పగించడానికే ఆయన ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారని అంటున్నారు. తాజా రాజకీయాలు ఇవే సంకేతాలిస్తున్నట్లు పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్సెస్ కేటీఆర్ అన్నట్లుగా రాజకీయం మారుతోందని అంటున్నారు. కేసీఆర్ కూడా సరిగ్గా ఇదే ఆశిస్తున్నారని చెబుతున్నారు. పార్టీపై కేటీఆర్ పూర్తి పట్టు సాధించేలా కేసీఆర్ దారులు చూపుతున్నారని అంటున్నారు. అందుకే రాజకీయంగా కీలక అంశాలపై కూడా ఆయన మాట్లాడటం లేదంటున్నారు. ఇటీవల బీఆర్ఎస్ రాజకీయంగా చాలా ప్రాధాన్యతాంశంగా తీసుకున్న 'బనకచర్ల'పై కూడా అధినేత మాట్లాడకపోవడాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తున్నారు. సహజంగా ప్రభుత్వాన్ని రాజకీయంగా ఇరుకున పెట్టేందుకు, ప్రజల్లో తెలంగాణ భావోద్వేగాన్ని తట్టి లేపెందుకు బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా ఆంధ్రాతో ముడిపడిన అంశాన్ని ఎత్తుకుంటుంది. అలాంటి అంశాన్ని హైలెట్ చేయడానికి కేసీఆర్ మీడియా ముందుకు వస్తారు. ఆయన చెబితేనే తెలంగాణ సమాజంలోకి విషయం చొచ్చుకువెళుతుందన్న విశ్లేషణలు ఉన్నాయి. కానీ, బనకచర్ల విషయంలో ఎక్కడా కేసీఆర్ మాట్లాడలేదు. కేటీఆర్ ను ముందు పెట్టి 'బనకచర్ల' డ్రామాను రక్తి కట్టించారు. ప్రభుత్వం కూడా 'బనకచర్ల'పై బీఆర్ఎస్ దాడితో ఆత్మరక్షణలో పడినట్లు కనిపించిందని అంటున్నారు. ఇదంతా కేసీఆర్ వ్యూహంగా చెబుతున్నారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీకి భావినేతగా కేటీఆర్ ను హైలెట్ చేయడానికే ఆయన వెనక్కి తగ్గారంటున్నారు. నిజానికి ఎన్నికల్లో పార్టీ ఓడిన నుంచి కేసీఆర్ ఎక్కువగా మౌనాన్ని పాటిస్తున్నారు. ఉద్యమ సమయంలో మాట్లాడినట్లు ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు. ముఖ్యమంత్రి అయ్యాక అడపాదడపా మీడియాతో మాట్లాడిన కేసీఆర్, ఇప్పుడు ఎక్కువగా తన కుమారుడు కేటీఆర్ తోనే మాట్లాడిస్తున్నారు. 2023లో ముఖ్యమంత్రి పీఠం నుంచి దిగిపోయిన తర్వాత ఎర్రవల్లి ఫాం హౌజుకు వెళ్లిన కేసీఆర్.. ఒకటి రెండు సార్లు మాత్రమే రాజకీయ కార్యకలాపాలను నిర్వహించారు. పార్టీ ఎమ్మెల్యేల సమావేశం నిర్వహణకు బీఆర్ఎస్ భవన్ కు రెండుసార్లు వచ్చిన కేసీఆర్, ఏప్రిల్ లో బీఆర్ఎస్ 25 ఏళ్ల సంబురాలకు మరోసారి వరంగల్ వచ్చారు. అంతేగాని రాజకీయంగా ఆయన ఎక్కడా కనిపించడం లేదు. చివరికి అసెంబ్లీకి కూడా మార్చిలో ఒక రోజు వచ్చి వెళ్లిపోయారు. కానీ, ప్రతి రోజు కేటీఆర్ ద్వారానే బీఆర్ఎస్ ప్రకటనలు ఇప్పిస్తున్నారు. పార్టీకి సర్వం కేటీఆర్ అన్న భావన వ్యాప్తి కలిగేలా అడుగులు వేస్తున్నారని అంటున్నారు. ఇది గమనించే పార్టీలో తన పాత్రపై క్లారిటీ కోసం కవిత ఆరాటపడుతున్నారని అంటున్నారు.

# భార్యలు చనిపోయిన భర్తలకు పెన్షన్... కార్యకర్త కోరికకు ఎమ్మెల్యే షాకింగ్ రిప్లై!

నాయకుల వల్ల ప్రజలు చెడిపోతున్నారా.. ప్రజల వల్ల నాయకులు చెడిపోతున్నారా అని అంటే... కోడి ముందా, గుడ్డు ముందా అనే ప్రశ్న గుర్తుకు వస్తుందని అంటారు. ఈ క్రమంలో.. ఎన్నికల్లో నాయకులు ఇచ్చే హామీలకు పోటీగా అధికారంలో ఉన్న నేతలకు తగ్గట్లుగా ప్రజల కోరికలూ ఉంటున్నాయని అంటున్నారు. ఈ క్రమంలో తాజాగా ఓ కార్యకర్త ఎమ్మెల్యేని కోరిన కోరిక వైరల్ గా మారింది. అవును... వాస్తవానికి ఎమ్మెల్యే ఎదురైతే చాలా మంది రేషన్ కార్డుల గురించో, విద్యుత్, నీటి సమస్యల గురించో ప్రస్థావిస్తుంటారు.. రోడ్ల సమస్యలను ప్రధానంగా ప్రస్థావిస్తుంటారు. అయితే ఓ టీడీపీ కార్యకర్త రొటీన్ కి భిన్నంగా కోరారు. ఇందులో భాగంగా.. భర్త చనిపోయిన భార్యలకు పెన్షన్ ఇస్తున్నట్లే... భార్య చనిపోయిన భర్తలకు కూడా పెన్షన్ ఇవ్వాలని ఎమ్మెల్యేని కోరాడు. అదొకెత్తైతె.. ఎమ్మెల్యే ఇచ్చిన రిప్లై మరొకెత్తన్నట్లుగా మారింది.

వివరాల్లోకి వెళ్తే... అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలం తక్కలపల్లి గ్రామంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ కార్యక్రమంలో.. ఓ టీడీపీ కార్యకర్త స్పందిస్తూ... భర్త చనిపోయిన భార్యలకు పెన్షన్ ఇస్తున్నట్లే.. భార్య చనిపోయిన భర్తలకు పెన్షన్ ఇప్పించాలని విన్నవించాడు. దీంతో.. కొంతమంది నవ్వగా, మరికొంతమంది ఆశ్చర్యపోయారు!



ఈ ప్రశ్నకు ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందిస్తూ... ఆ కార్యకర్త కోరికను ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. భార్య చనిపోయిన భర్తలకు పెన్షన్ ఇవ్వాలన్న అంశంపై ముఖ్యమంత్రిని కోరతానని చెప్పారు. దీంతో.. అది నిజమో, వ్యంగ్యమో తెలియకో ఏమో కానీ... అక్కడున్న అందరూ కడుపుబ్బా నవ్వుకున్నారు! ఈ విషయం నెట్టింట చర్చనీయాంశంగా మారింది.

ఈ సందర్భంగా... రోజు రోజుకీ సామాజిక పెన్షన్లు, సంక్షేమ కార్యక్రమాలకు అర్థం మారిపోతుందనే చర్చ నెట్టింట మొదలైంది.

# మనిషా..పశువా..? 'ఈటెల' మాటల దాడి.. పార్టీలోని ఆ ప్రత్యర్థి మీదేనా?

: తెలంగాణ బీజేపీలో మళ్లీ రగడ... ఉమ్మడి కరీంనగర్ రాజకీయాలు వీధికెక్కుతున్నాయి.. హుజూరాబాద్ నియోజకవర్గం గురించి శుక్రవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ గానా? అన్నట్లు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ శనివారం స్పందించారు. అసలు ఇంతకూ ఏం జరుగుతున్నదంటే? ఈటల రాజేందర్ బీఆర్ఎస్ తరఫున ఉమ్మడి కరీంనగర్ లోని హుజూరాబాద్ నియోజకవర్గానికి 2024 నుంచి 2023 వరకు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. 2021లో బీజేపీలోకి వచ్చారు. ఉప ఎన్నికల్లో గెలుపొందినా, 2023లో ఓడిపోయారు. 2024 ఎంపీ ఎన్నికల్లో హుజూరాబాద్ నుంచి గెలిచారు. కాగా, లోక్ సభ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి ఎంపీగా గెలిచారు. అయితే, కరీంనగర్ ఎంపీగా పోటీచేసిన బండి సంజయ్ కు ఆ లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని హుజూరాబాద్ లో మెజారిటీ రాకుండా చేశారనే ఆరోపణలు ఉన్నాయి. హుజూరాబాద్ లో తనకు వ్యతిరేకంగా కొందరు పనిచేశారని ఆయన వ్యాఖ్యానించడం దుమారం రేపాయి. దీనికితోడు ఈటల, సంజయ్ ఇద్దరూ బీజేపీ రాష్ట్ర చీఫ్ పదవికి పోటీ పడడం విభేదాలు మరింత ముదిరాయి.

శుక్రవారం ఈటలను శామీర్ పేట (ఆయన నివాసం ఉండే ప్రాంతం) కుట్రదారుగా పేర్కొంటూ ప్రత్యర్థి వర్గం విమర్శలు



చేసింది. సోషల్ మీడియాలో వ్యతిరేక ప్రచారం చేశారు. ఆయన ప్రధాన అనుచరుడు, హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి బీజేపీకి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో శనివారం ఈటల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. శామీర్ పేటలోని తన ఇంట్లో నిర్వహించిన ఈ సమావేశానికి హుజూరాబాద్ నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు తరలివచ్చారు. బీజేపీలో స్థానిక నేతలు ఇబ్బంది పెడుతున్నారని, పదవులు ఇవ్వడం లేదని ఈటల పరిశీలనకు తీసుకెళ్లారు.

కార్యకర్తలను ఉద్దేశించి ఈటల మాట్లాడుతూ.. పరోక్షంగా ప్రత్యర్థిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వీరులతో, ధీరులతో కొట్లాడతాం అని, కుట్రదారులు, ద్రోహులతో కాదని పేర్కొన్నారు. కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకోం అని అన్నారు. 'కొడకా ఖబడ్దార్..!.. హుజూరాబాద్ గడ్డ మీద, ప్రతి ఊర్లో మనమే ఉంటాం. వార్డు సభ్యులుగా సర్పంచులుగా అన్నిచోట్లా మనమే" అని అన్నారు. తనపై కుట్రదారు విమర్శలను ఉద్దేశిస్తూ.. "వాడు సైకోనా శాడిస్టా మనిషా పశువా..."? అంటూ నిప్పులు చెరిగారు. "నువ్వు ఏ పార్టీలో ఉన్నవో.. వెనుకెవదున్నది ఎవడో..!" అని వ్యాఖ్యానించారు. ఈటల వ్యాఖ్యల్లో నేరుగా ఎవరినీ ప్రస్తావించకున్నా.. ఎవరిని ఉద్దేశించినవో తెలుస్తోందని అంటున్నారు.

# దావూద్ తో కలిపి ఏడుగురు.. పాక్ రక్షణలోని భారత్ మోస్ట్ వాంటెడ్స్ వీరే!

ప్రపంచంలో ఉగ్ర్వాదాన్ని ప్రోత్సహిస్తూ, వారికి ఆశ్రయం కల్పిస్తూ, వారిని తమ అనధికారిక సైన్యంగా చూసే దేశం పాకిస్థాన్ అనే సంగతి తెలిసిందే! ఈ నేపథ్యంలోనే అటు ప్రపంచానికి, ఇటు భారత్ కు మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదులైన ఏడుగురు ఉగ్రవాదులు ఆ దేశంలోనే తలదాచుకుంటున్నారు. వారిని పాక్ కంటికి రెప్పలా కాపాడుతోందని చెబుతారు. వారెవరో ఇప్పుడు చూద్దామ్..!

అవును... భారత్ తో పాటు ప్రపంచవ్యాప్తంగా పలు ఘోరాలకు పాల్పడి, వందల మంది అమాయక ప్రజల ప్రాణాలు తీసిన వారు.. ఎక్కడో అడవుల్లోనో, ప్రపంచానికి కనిపించని శిథిలాల్లోనో, గుహల్లోనో తలదాచుకుంటారని అనుకుంటే పొరపాటే. వారిని సొంత పౌరులుగా ఆశ్రయం కల్పిస్తూ, రక్షణ కల్పిస్తూ రక్షిస్తుంది పాకిస్థాన్. పైకి మాత్రం... తాము కూడా ఉగ్రవాద బాధితులమే అని చెప్పుకుంటుంది.

**హాఫీజ్ సయీద్:**

యునైటెడ్ స్టేట్స్ నావల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ కార్యాలయం ప్రకారం.. హాఫీజ్ సయీద్ 1990ల ప్రారంభంలో పాకిస్తాన్ కు చెందిన ఇస్లామిక్ ఛాందసవాద మిషనరీ గ్రూపు అయిన మర్కజ్ ఉద్ దవా-వాల్ ఇర్షాద్ సైనిక విభాగంగా స్థాపించిన లష్కర్ తోయిబా ఉగ్రవాద సంస్థకు అధిపతి. ఈ ఉగ్రసంస్థ భారతదేశంపై జరిపిన దాడులు ఎన్నో ఉన్నాయి!

ఇందులో ప్రధానంగా 2006లో ముంబైలో జరిపిన 26/11 ఘోరం ఒకటి. ఈ ఘటనలో సుమారు 360 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు! అంతకంటే ముందు.. 2000 సంవత్సరంలో ఢిల్లీలోని ఎర్రకోటపై లష్కర్ ఉగ్రవాదులు దాడి చేశారు. దీంతో.. ఈ దాడుల వెనకున్న హాఫీజ్ ను అమెరికా, ఐక్యరాజ్యసమితి ఉగ్రవాదిగా ప్రకటించాయి.

ఈ నేపథ్యంలో అతని తలపై %వి%10 మిలియన్ల రివార్డు ఉంది. అయినప్పటికీ ఆ ఉగ్రవాది ఎక్కడో చీకట్లో, ప్రపంచానికి తెలియని ప్రదేశంలో దాక్కొన్నాడంటే పొరపాటే! అతడు సాయుధ రక్షణలో లాహోర్ లో హాయిగా నివసిస్తున్నాడు. ఇలాంటి బ్యాచ్ ఇంకా పాక్ లో చాలా మందే ఉన్నారు.

**మసూద్ అజార్:**

హాఫీజ్ అనంతరం పాకిస్తాన్ లో స్థిరపడి, ఆదేశ సైన్యం రక్షణలో ఉన్న జైష్-ఎ-మొహమ్మద్ ఉగ్రవాద సంస్థ అధినేత మసూద్ అజార్ ఉన్నాడు. పుల్వామా, ఉరి ఉగ్రవాద దాడులకు సూత్రధారి అయిన అజార్ ను 2019లో ఐక్యరాజ్యసమితి 'గ్లోబల్ టెర్రరిస్ట్'గా ప్రకటించింది. ఆ దాడుల్లో సుమారు 59 మంది సైనికులు మరణించగా.. పదుల సంఖ్యలో తీవ్రంగా



గాయపడ్డారు. ఈ క్రమంలో గత ఏడాది నవంబర్ లో అతడు పాకిస్తాన్ లోని పంజాబ్ ప్రావిన్స్ లో జరిగిన ఒక ఇస్లామిక్ సెమినరీలో ప్రసంగించాడు. ఈ సందర్భంగా... భారతదేశంపై మరిన్ని ఉగ్రవాద దాడులు చేస్తామని ప్రతిజ్ఞ చేశాడు. ఈ నేపథ్యంలో... అతన్ని వెంటనే అరెస్టు చేయాలని భారత ప్రభుత్వం డిమాండ్ చేసింది. కానీ.. అతడి ఆచూకీ గురించిన సమాచారం తమ వద్ద లేదని పాక్ బొంకింది!

**జకీర్ రెహ్మాన్ లఖ్వీ:**

వీరిద్దరి తర్వాత స్థానంలో జకీర్ రెహ్మాన్ లఖ్వీ ఉన్నాడు. అతడు ఒక ఇస్లామిక్ బోధకుడే కాకుండా లష్కరే తోయిబా లో సీనియర్ వ్యక్తి కూడా! 26/11 ముంబై దాడి వెనుక ఉన్న ప్రధాన సూత్రధారి ఇతడే అనే నివేదికలు ఉన్నాయి. ఇతడిని పాక్ గతంలో జైలులో పెట్టింది. అనంతరం అతి తక్కువ కాలంలోనే బెయిల్ పై విడుదలయ్యాడు.

ఇతడు 2020 నుండి ఇతర ఉగ్రవాదుల మాదిరిగానే పాక్ లో స్వేచ్ఛగా ఉన్నాడని చెబుతారు. ఈ క్రమంలో... పంజాబ్ ప్రావిన్స్, ఇస్లామాబాద్ లలో ఇతడి అడ్రస్ లు కూడా రికార్డులో ఉన్నాయని అంటారు. అతనికి పాక్ సైన్యంతో పాటు చైనా కూడా రక్షణ కల్పిస్తున్నాయని అంటారు. అతన్ని కీలక ఉగ్రవాదుల జాబితాలో చేర్చాలనే ఐరాస ప్రయత్నాన్ని బీజింగ్ అడ్డుకుంది!

**సయ్యద్ సలావుద్దీన్:**

ఈ జాబితాలో నాల్గవ స్థానంలో ఉన్నాడు సయ్యద్ సలావుద్దీన్. ఇతడు హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థకు అధిపతి. కాగా.. కాశ్మీర్ లోయను భారత దళాలకు శ్మశానవాటికగా మారుస్తానని ఇతడు ప్రతిజ్ఞ చేశాడు. ఇతడు ఇప్పటికీ పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ లో భారతదేశ వ్యతిరేక ర్యాలీలకు నాయకత్వం వహిస్తున్నట్లు చెబుతారు.

**దావూద్ ఇబ్రహీం:**

ఆ తర్వాత స్థానంలో దావూద్ ఇబ్రహీం ఉన్నాడు. అపఖ్యాతి పాలైన డి-కంపెనీ క్రైమ్ సిండికేట్ అధిపతి, హత్య, కిరాయికి హత్య, దోపిడీ, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ఉగ్రవాదం వంటి ఆరోపణలపై వాంటెడ్ గా ఉన్న దావూద్ ఇబ్రహీం... ఇప్పటికే కరాచీలో ఫ్యామిలీతోపాటు క్షేమంగా ఉన్నట్లు చెబుతారు. పాక్ మాత్రం తమకు తెలియదు అని అంటుంటుంది!

దశాబ్దం క్రితం ముంబైలో జరిగిన బాంబు దాడుల్లో అతని పాత్రకు గాను 2003లో భారతదేశం, అమెరికా అతన్ని 'గ్లోబల్ టెర్రరిస్ట్'గా ప్రకటించాయి. మరోవైపు అమెరికా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్.బీ.ఐ) 'మోస్ట్ వాంటెడ్' జాబితాలో కూడా ఉన్నాడు. అతని తలపై %వి%25 మిలియన్ల రివార్డ్ ఉంది.

**భత్కల్ బ్యాచ్:**

ఈ ఐదుగురితోపాటు భారతదేశంలో స్లీపర్ సెల్స్ ను నిర్వహిస్తున్నట్లు చెప్పే ఇండియన్ ముజాహిదీన్ ను స్థాపించిన బాంబర్ ఇక్బాల్ భత్కల్.. ఆ గ్రూపును సహ వ్యవస్థాపకుడు, దానికి ఫైనాన్షియర్ గా వ్యవహరిస్తున్న అతని సోదరుడు రియాజ్ భత్కల్ ఇద్దరూ కూడా కరాచీలోనే నివసిస్తున్నారు. భారత్ పై దాడి చేయడానికి వీరంతా పాక్ ను లాంచ్ ప్యాడ్ గా ఉపయోగిస్తున్నారు.

కాగా.. పహల్గాం ఉగ్రదాడికి బాధ్యత వహించిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్)ను ఉగ్రవాద సంస్థగా ప్రకటిస్తూ.. ఇది పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా ముసుగు సంస్థ అని అమెరికా పేర్కొన్న సంగతి తెలిసిందే. దీనిపై స్పందించిన పాక్.. పహల్గాం దాడికి, లష్కరే తయిబా కు ఎలాంటి సంబంధం లేదని.. సదరు ఉగ్రసంస్థ నెట్ వర్క్ ను తాము ఇప్పటికే ధ్వంసం చేసినట్లు పేర్కొంది.

ఈ నేపథ్యంలో... పాకిస్థాన్ రక్షణలో ఉన్న మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల జాబితా మరోసారి చర్చకు వచ్చింది. ఇంతమందికి రక్షణ కల్పిస్తున్న పాకిస్థాన్.. టీఆర్ఎఫ్ విషయంలో అమెరికా ప్రకటనపై తీవ్రంగా స్పందించడంలో పెద్ద విచిత్రం లేదని అంటున్నారు. ఇదే సమయంలో ఆ ఏడుగురు మోస్ట్ వాంటెడ్స్ పైనా పాక్ ఓ ప్రకటన చేస్తే బాగుంటుందని సూచిస్తున్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## మాటల్లేవు.. మాట్లాడుకోడాల్లేవ్..
# వేటు వేయడమే

వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీసుకునే నిర్ణయాలతో పార్టీ సీనియర్లకు కూడా దడ పుట్టించేలా ఉన్నాయి. జగన్ పార్టీకి ఉపయోగపడని నేతలతో పాటు వ్యతిరేకించే నేతలను కూడా వదిలపెట్టబోనని ఇటీవల కాలంలో హెచ్చరికలు జారీ చేస్తుండటంతో పాటు చర్యలు కూడా తీసుకుంటుండటం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఇంకా నాలుగేళ్లు ఎన్నికలకు సమయం ఉందని భావించిన అనేక మంది నేతలు తమ వ్యాపారాలను చూసుకుంటూ కాలం గడుపుతున్నారు. కార్యకర్తలను పట్టించుకోవడం లేదు. కొందరు నియోజకవర్గాలకు కూడా దూరంగానే ఉంటున్నారు. వారందరికీ ఇప్పుడు జగన్ తీసుకుంటున్న నిర్ణయాలతో పార్టీ సీనియర్ నేతల్లో కూడా భయం మొదలయింది.

**నమ్మకమైన వారిని కూడా...**

టెక్కలి ఇన్ ఛార్జి, వైసీపీ నుంచి ఎమ్మెల్సీగా ఉన్న దువ్వాడ శ్రీనివాస్ ను పార్టీ నుంచి జగన్ సస్పెండ్ చేశారు. అయితే దువ్వాడ శ్రీనివాస్ యాక్టివ్ గా రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఆయన వ్యక్తిగత జీవితంలో తీసుకున్న నిర్ణయంతో ఆయనను పార్టీ నుంచి పక్కకు తప్పించారు. దువ్వాడ శ్రీనివాస్ జగన్ వీర భక్తుడు. జగన్ అంటే ఒకరకంగా ప్రాణం. అందుకే అధికారంలోకి రాగానే దువ్వాడ శ్రీనివాస్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడమే కాకుండా మొన్నటి ఎన్నికల్లో టెక్కలి టిక్కెట్ కూడా ఇచ్చారు. అయితే కూటమి ప్రభంజనంలో ఓటమి పాలయ్యారు. దువ్వాడ శ్రీనివాస్ కుటుంబంలో తలెత్తిన పరిణామాల నేపథ్యంలో ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు.

**సీనియర్ నేతలను సస్పెండ్ చేసి...**

ఇక తాజాగా శ్రీసత్యసాయి జిల్లాలో వైసీపీ నుంచి సీనియర్ నేతలను సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణయం కూడా సంచలనంగా మారింది. హిందూపురం నియోజకవర్గంలో టీడీపీ బలంగా ఉంది. అక్కడ వైసీపీ నేతలు నవీన్ నిశ్చల్ , వేణుగోపాల్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. హిందూపురం వైసీపీ సీనియర్ నేతలు నవీన్ నిశ్చల్, కొండూరు వేణుగోపాల్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నారన్న ఫిర్యాదులపై పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. సీనియర్ నేతల సస్పెన్షన్ జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. నిజానికి ఇద్దరినీ పిలిచి జగన్ మాట్లాడవచ్చు. కానీ అలాంటిదేమీ లేకుండానే మాటల్లేవు.. మాట్లాడుకోడాల్లేవ్.. అన్న రీతిలో సస్పెన్షన్ వేటు వేయడం జిల్లాలోనే కాదు రాష్ట్రంలోని వైసీపీలోనూ హాట్ టాపిక్ గా మారింది.

**అధికార పార్టీ నేతలతో కలసి...**

పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఊరుకునేది లేదన్న హెచ్చరికలను జగన్ జారీ చేసినట్లయింది. అనేక జిల్లాల్లో వైసీపీ నేతలు అధికార టీడీపీ, జనసేన నేతల్లో కలసిపోయి తమ వ్యాపారాలను నిర్వహించుకుంటూ పార్టీ కార్యక్రమాలను పక్కన పెడుతున్నారని తెలిసింది. రాయలసీమలోనే కాకుండా కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర జిల్లాల్లో సయితం వైసీపీ నేతలు అధికార పార్టీ నేతలతో కలసి పోయి పార్టీ పిలుపు నిచ్చిన కార్యక్రమాలను చేయడం లేదన్న నివేదికలు అందుతుండటంతో ఇక స్పేర్ చేస్తే పార్టీకి ఇబ్బంది కలుగుతుందని భావించిన జగన్ యాక్షన్ కు దిగినట్లు తెలిసింది. అందులో భాగంగానే ఇకపై పార్టీ కోసం పనిచేయని వారిని, పార్టీ లైన్ కు వ్యతిరేకంగా పనిచేసిన వారిని తొలగించాలని జగన్ తీసుకున్న నిర్ణయం సంచలనమే కదా? ఇంకా ఎవరిపై వేటు పడుతుందోనన్న టెన్షన్ వైసీపీ నేతల్లో నెలకొంది.

# బాల్యానికీ హార్మోన్ల సంకటం





పిల్లలే మన భవిష్యత్తు. అందుకే వారి అవసరాలు, చదువు, నడవడి మీద ప్రత్యేకంగా దృష్టి సారిస్తాం. ఆరోగ్యం మీదా శ్రద్ధ తీసుకుంటాం. కానీ పిల్లల ఆరోగ్యంపై హార్మోన్లు ప్రభావం చూపు తాయన్న విషయమే పెద్దగా తెలియదు. ఆ మాటకొస్తే- హార్మోన్ల సమస్యలు పెద్దవారికే పరిమితమని భావిస్తుంటాం. ఇవి పిల్లల్లోనూ ఎక్కువే. ఇటీవల మరింత ఎక్కువవుతున్నాయి కూడా. చిక్కేంటంటే- హార్మోన్ల హెచ్చుతగ్గులతో పొడసూపే లక్షణాలు అంత ప్రస్ఫుటంగా లేకపోవటం. వీటిని సకాలంలో గుర్తించి, చికిత్స చేయగలిగితే పిల్లల ఆరోగ్యం, భావి జీవితం గాడి తప్పకుండా చూసుకోవచ్చు.పిల్లలే మన భవిష్యత్తు. అందుకే వారి అవసరాలు, చదువు, నడవడి మీద ప్రత్యేకంగా దృష్టి సారిస్తాం. ఆరోగ్యం మీదా శ్రద్ధ తీసుకుంటాం. కానీ పిల్లల ఆరోగ్యంపై హార్మోన్లు ప్రభావం చూపు తాయన్న విషయమే పెద్దగా తెలియదు. ఆ మాటకొస్తే- హార్మోన్ల సమస్యలు పెద్దవారికే పరిమితమని భావిస్తుంటాం. ఇవి పిల్లల్లోనూ ఎక్కువే. ఇటీవల మరింత ఎక్కువవుతున్నాయి కూడా. చిక్కేంటంటే- హార్మోన్ల హెచ్చుతగ్గులతో పొడసూపే లక్షణాలు అంత ప్రస్ఫుటంగా లేకపోవటం. వీటిని సకాలంలో గుర్తించి, చికిత్స చేయగలిగితే పిల్లల ఆరోగ్యం, భావి జీవితం గాడి తప్పకుండా చూసుకోవచ్చు.

మన శరీరంలో బోలెడన్ని గ్రంథులుంటాయి. హార్మోన్లు వీటి నుంచే విడుదలవుతాయి. రసాయన సమాచార వాహకాలుగా పనిచేసే ఇవి శరీరంలో జరిగే రకరకాల ప్రక్రియలను నియంత్రిస్తుంటాయి. శరీర ఎదుగుదల, బుద్ధి కుశలత, యౌవనదశ ఆరంభం, గ్లూకోజు జీవక్రియ, ఎముకల పటుత్వం, మానసిక ధోరణి, నిద్ర దగ్గరి నుంచి రక్తపోటు, జీవ ద్రవాలు, లవణాల నియంత్రణ వరకూ ఎన్నెన్నో పనుల్లో పాలు పంచుకుంటాయి. నిజానికి గ్రంథుల వ్యవస్థ పనిచేయటం పిండస్థ దశ నుంచే మొదలవుతుంది. పిండం ఎదుగుదలకు తోడ్పడటమే కాదు.. స్త్రీ, పురుష లింగాన్ని నిర్ణయించటంలోనూ హార్మోన్లే కీలకం. పిట్యుటరీ, థైరాయిడ్, పారాథైరాయిడ్, క్లోమ గ్రంథులతో పాటు అండాశయాలు, వృషణాలు కూడా హార్మోన్లను విడుదల చేస్తుంటాయి. కొందరిలో ఇవి అవసరమైన దాని కన్నా తక్కువ ఉత్పత్తి కావొచ్చు. కొందరిలో ఎక్కువగానూ విడుదల కావొచ్చు. ఇదే సమస్యలకు దారితీస్తుంటుంది. పిల్లల్లో వచ్చే హార్మోన్ల సమస్యల్లో చాలా రకాలే ఉన్నాయి. వీటిల్లో థైరాయిడ్, అడ్రినలిన్, క్లోమం, పిట్యుటరీ గ్రంథితో ముడిపడిన సమస్యలను ప్రధానంగా చెప్పుకోవాల్సి ఉంటుంది.

**థైరాయిడ్ గండం**

పిల్లల్లో తలెత్తే హార్మోన్ల సమస్యల్లో ముఖ్యమైంది హైపోథైరాయిడిజమ్. దీనికి మూలం థైరాయిడ్ గ్రంథి సరిగా పనిచేయకపోవటం. ఫలితంగా గ్రంథి నుంచి టీ3, టీ4 హార్మోన్ల విడుదల దెబ్బతింటుంది. శరీరం సక్రమంగా పనిచేయటానికి తోడ్పడే ఈ హార్మోన్లు లోపిస్తే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. తగినంత ఎత్తు ఎదగకపోవటం, క్రమంగా బరువు పెరగటం, మలబద్ధకం, చలి తట్టుకోలేకపోవటం.. చర్మం, వెంట్రుకలు పొడిబారటం, త్వరగా అలసిపోవటం, కండరాల నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. కొందరికి యౌవనదశ/రజస్వల ఆలస్యం కావొచ్చు. కొందరికి ముందుగానే మొదలవ్వచ్చు. ఇలాంటి లక్షణాలను గుర్తిస్తే హైపోథైరాయిడిజమ్ కావొచ్చని అనుమానించాలి. ముఖ్యంగా మెడ వద్ద ఉబ్బు కనిపిస్తే నిర్లక్ష్యం చేయొద్దు. థైరాయిడ్ హార్మోన్ పరీక్ష (టీఎఫ్టీ) చేస్తే సమస్య ఉందో లేదో తెలుస్తుంది. ఒకసారి జబ్బును నిర్ధరిస్తే చికిత్స తేలికే. రోజుకు ఒకసారి పరగడుపున థైరాయిడ్ మాత్ర వేసుకుంటే చాలు. తరచూ పరీక్ష చేయిస్తూ మందు మోతాదులను మార్చుకోవాల్సి ఉంటుంది. చాలామందికిది జీవితాంతం అవసరమవుతుంది.

**పుట్టుకతోనే:** కొందరికిది పుట్టుకతోనే (కంజెనటల్) థైరాయిడ్ సమస్య ఉండొచ్చు. థైరాయిడ్ గ్రంథి అసలే ఏర్పడకపోవటం, ఏర్పడినా చిన్నగా ఉండటం, మెడలో వేరే చోట ఉండటం వంటివి దీనికి దోహదం చేస్తుంటాయి. ఇది పిల్లల్లో విషయ గ్రహణ సామర్థ్యాన్ని, బుద్ధి కుశలతను దెబ్బతీస్తుంది. కాబట్టి వీలైనంత త్వరగా గుర్తించటం ముఖ్యం. కనీసం 2 వారాల వయసు నుంచే హార్మోన్ ఇచ్చి, చికిత్స చేస్తే మందబుద్ధిని నివారించుకోవచ్చు. కాకపోతే పుట్టినప్పుడు దీని లక్షణాలు గుర్తించటం అంత తేలిక కాదు. దీంతో లోలోపలే మెదడు దెబ్బతింటూ వస్తుంది. ఒకసారి మెదడు దెబ్బతింటే దాన్ని వెనక్కి మళ్లించటం అసాధ్యం. అందువల్ల పిల్లలందరికీ పుట్టిన వెంటనే రక్త పరీక్ష చేస్తే దీన్ని ముందే పట్టుకోవచ్చు. పుట్టుకతో వచ్చే హైపోథైరాయిడిజమ్ శాశ్వతంగా ఉండొచ్చు. కొందరికి కొంతకాలం తర్వాత తగ్గొచ్చు. టీ4 హార్మోన్ చికిత్సతో సమస్య కుదురుకుంటుంది. ఒకవేళ స్వల్పకాల సమస్యగా అనుమానిస్తే రెండు, మూడేళ్ల తర్వాత చికిత్సను ఆపేసి చూడాల్సి ఉంటుంది.

**మధుమేహ ప్రమాదం**

పెద్దవారిలోనే కాదు.. పిల్లల్లోనూ ఇప్పుడు మధుమేహం ఎక్కువవుతోంది. వీరిలో ప్రధానంగా కనిపించేది టైప్ 1 రకం మధుమేహం. దీనికి మూలం క్లోమగ్రంథిలో ఇన్సులిన్ హార్మోన్‌ను ఉత్పత్తి చేసే బీటా కణాలు పనిచేయకపోవటం. రక్తంలో గ్లూకోజు మోతాదులను నియంత్రించటానికి ఇన్సులిన్ తప్పనిసరి. అందువల్ల టైప్ 1 మధుమేహానికి ఇన్సులిన్ ఇంజెక్షన్ తీసుకోవటం తప్ప మరో మార్గం లేదు. ఎక్కువసేపు పనిచేసే (బేసల్), తక్షణం పనిచేసే (బోలస్) ఇన్సులిన్లు కలగలసిన విధానం పిల్లలకు బాగా ఉపయోగ పడుతుంది. బేసల్ రకం రోజంతా ఇన్సులిన్ మోతాదులు స్థిరంగా ఉండేలా చేస్తే.. భోజనానికి ముందు తీసుకునే బోలస్ రకమేమో గ్లూకోజు మోతాదులు ఉన్నట్టుండి పెరగకుండా నిలువరిస్తుంది. రోజుకు కనీసం 4-5 ఇంజెక్షన్లు తీసుకోవాల్సి ఉంటుంది. ఇవి మధుమేహంతో ముంచుకొచ్చే సమస్యల ముప్పు తగ్గటానికే కాకుండా, అవి తీవ్రం కాకుండానూ కాపాడతాయి. గ్లూకోమీటర్‌తో గానీ చర్మానికి అతికించుకునే సెన్సర్ల ద్వారా గానీ రక్తంలో గ్లూకోజు మోతాదులను నిరంతరం గమనిస్తూ ఉండటం చాలా ముఖ్యం. అలాగే పిండి పదార్థాలు తక్కువ తక్కువగా తీసుకోవటం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం వంటి జాగ్రత్తలూ తీసుకోవాలి.

కణాలు ఇన్సులిన్‌కు స్పందించకపోవటం వల్ల తలెత్తే టైప్ 2 మధుమేహం కూడా పిల్లల్లో అధికంగా కనిపిస్తోంది. అధిక బరువు, శారీరక శ్రమ లేకపోవటం వంటివి ఇందుకు దోహదం చేస్తున్నాయి. ఆరోగ్యకరమైన, ఇంట్లో వండిన ఆహారం తినటం, తగినంత మోతాదులో తినటం, జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండటం, వ్యాయామం చేయటం వంటి వాటితో దీన్ని ముందుగానే నివారించుకునే వీలుండటం గమనార్హం.

**లక్షణాలు, హెచ్చరిక సంకేతాలు**

పిల్లల్లో.. పుట్టినప్పటి నుంచి 18 ఏళ్ల వరకూ హార్మోన్ల సమస్యలు ఎప్పుడైనా తలెత్తొచ్చు. ఇవి శారీరక ఎదుగుదల, భావోద్వేగాలు, సామాజిక సంబంధాల మీద గణనీయమైన ప్రభావం చూపిస్తాయి. అందువల్ల వీటిని సకాలంలో గుర్తించి, జాగ్రత్త పడటం చాలా ముఖ్యం. ఆయా లక్షణాలు, హెచ్చరిక సంకేతాలను బట్టి వీటిని అనుమానించొచ్చు.

బరువు అంతగా పెరగకపోవటం లేదా నెమ్మదిగా పెరగటం.

వయసుకు తగినంత ఎత్తు లేకపోవటం.

బరువు అధికంగా ఉండటం.

దాహం ఎక్కువగా వేయటం, తరచూ మూత్రానికి వెళ్లటం.

రక్తంలో గ్లూకోజు మోతాదులు అసాధారణంగా ఉండటం.

మెడ వద్ద ఉబ్బు.

యౌవన లక్షణాలు ముందే మొదలవటం.

అమ్మాయిల్లో రజస్వల ఆలస్యం కావటం.

మెడ, చంకలు, గజ్జల్లో చర్మం నల్లగా అవటం లేదా రంగు మారటం.

యుక్తవయసు ఆడపిల్లల్లో నెలసరి సరిగా కాకపోవటం.

జననాంగాలు భిన్నంగా ఉండటం.

పిల్లలను ఆడ, మగ అని నిర్ణయించలేకపోవటం.

**యౌవనం ముందుగానే..**

యౌవనదశలో పిల్లలు లైంగికంగా పరిపక్వం చెందుతూ వస్తుంటారు. ఇది మెదడులోని పిట్యుటరీ గ్రంథి నుంచి విడుదలయ్యే హార్మోన్లతో మొదలవుతుంది. ఈ హార్మోన్లు అమ్మాయిల్లో అండాశయాలకు, అబ్బాయిల్లో వృషణాలకు సంకేతాలు చేరవేస్తాయి. ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు యౌవనం చాలా ముందే వస్తోంది. పిల్లలకు.. ముఖ్యంగా మధ్య, ఉన్నత వర్గాలకు చెందినవారికి మంచి పోషకాహారం అందుబాటులో ఉండటం, మొత్తంగా ఆరోగ్య పరిస్థితి మెరుగవటం వంటివి ఇందుకు దోహదం చేస్తుండొచ్చని భావిస్తున్నారు. కొందరు అమ్మాయిల్లో 8 ఏళ్లు, అబ్బాయిల్లో 9 ఏళ్లకు ముందే యౌవనం ఆరంభమవు తుండటం గమనార్హం. ఇది అమ్మాయిల్లో మరింత ఎక్కువగానూ కనిపిస్తోంది. వీరిలో 90% మందిలో దీనికి కారణమేంటనేది కచ్చితంగా తెలియదు. అందువల్ల త్వరగా యౌవన లక్షణాలు కనిపిస్తే కారణమేంటన్నది గుర్తించాలి. ఇవి ఎప్పుడు మొదలవుతున్నాయో తల్లిదండ్రులు గమనించటం ముఖ్యం. అమ్మాయిలకు చిన్నవయసులోనే రొమ్ములు పెరగటం లేదా జననాంగాల వద్ద వెంట్రుకలు మొలవటం.. అబ్బాయిలకు వృషణాల సైజు పెరగటం లేదా జననాంగాల వద్ద వెంట్రుకలు మొలవటం కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. రక్త పరీక్ష, ఎముకల వయసు గణన ద్వారా ముందుగానే యౌవనం ఆరంభమవుతుందేమో పరిశీలిస్తారు. అలాగే మెదడులో పిట్యుటరీ గ్రంథి స్థితిని తెలుసుకోవటానికి ఎంఆర్ఐ స్కాన్ చేయిస్తారు. అవసరమైతే యౌవన/రజస్వల వాయిదా వేయటానికి మందులు సూచిస్తారు. లేకపోతే శరీర ఎత్తు పరిమితమయ్యే ప్రమాదముంటుంది.

**ఎత్తుకు ఆటంకం**

సాధారణంగా పిల్లలు 18 ఏళ్ల వరకూ ఎత్తు పెరుగుతారని భావిస్తుంటారు. నిజానికి అమ్మాయిల్లో రజస్వల అయ్యాక రెండేళ్ల తర్వాత ఎత్తు పెరగటం ఆగుతుంది. అబ్బాయిల్లో 16-18 ఏళ్ల వయసులో ఎత్తు పెరగటం నిలిచిపోతుంది. దీనికి కారణం శరీరంలో పొడవైన ఎముకల చివర్లు అతుక్కుపోవటం. ఆ తర్వాత ఏం చేసినా ఎత్తు పెరగరు. పుట్టినప్పుడు పొడవు, ఆ తర్వాత ఎదుగుదల, పోషకాహారం, శారీరక శ్రమ, జన్యువులు, హార్మోన్ల మీద శరీర ఎత్తు ఆధారపడుతుంది. ముఖ్యంగా థైరాయిడ్ హార్మోన్లు, పిట్యుటరీ గ్రంథి నుంచి విడుదలయ్యే గ్రోత్ హార్మోన్లు, యౌవనదశలో లైంగిక హార్మోన్లు ఎత్తు మీద పెద్ద ప్రభావం చూపుతాయి. అందువల్ల పిల్లలు ఎత్తు పెరగటం లేదని గమనిస్తే డాక్టర్‌ను సంప్రదించటం మంచిది. దీనికి హార్మోన్ల లోపం కారణమవుతుంటే వెంటనే హార్మోన్ల చికిత్స చేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది.

**ఊబకాయ ఊబి**

ఊబకాయం పెద్ద ప్రజారోగ్య సమస్యగా మారింది. ఇది 5-19 ఏళ్ల పిల్లల్లో గణనీయంగా పెరుగుతోంది. ఇప్పుడు 0-5 ఏళ్ల పిల్లల్లోనూ అధిక బరువు, ఊబకాయం కనిపిస్తోంది. ఇందుకు జన్యువులు, కుటుంబ చరిత్ర, జీవనశైలి, కొన్నిరకాల మందులు, ఆహార అలవాట్ల వంటి రకరకాల అంశాలు కారణం కావొచ్చు. అంతేకాదు.. లెప్టిన్, ఘ్రెలిన్, ఇన్సులిన్, కార్టిజాల్, థైరాయిడ్, లైంగిక హార్మోన్ల పనితీరు అస్తవ్యస్తం కావటమూ దీనికి దోహదం చేయొచ్చు. దీన్ని ముందే అరికట్టటం ముఖ్యం. ఎందుకంటే బాలల్లో ఊబకాయం పెద్దయ్యాకా కొనసాగొచ్చు. అధిక రక్తపోటు, మధుమేహం, కాలేయానికి కొవ్వు పట్టటం, అధిక కొలెస్ట్రాల్, అమ్మాయిల్లో అండాశయాల్లో నీటి తిత్తుల (పీసీఓడీ) వంటి సమస్యల ముప్పు పెరగటానికీ కారణమవుతుంది. ఊబకాయంతో పిల్లలకు కుంగుబాటు (డిప్రెషన్), ఆత్మన్యూనత, ఆందోళన వంటి మానసిక సమస్యలు వచ్చే అవకాశమూ ఎక్కువే. కాబట్టి పిల్లల్లో ఊబకాయానికి కారణాలేంటన్నది కనుక్కోవాలి. చిన్నప్పటి నుంచే సమతులాహారం తినటం, తీపి పానీయాలు పరిమితం చేయటం, డిజిటల్ పరికరాల వాడకాన్ని తగ్గించటం, శారీరక శ్రమ చేసేలా ప్రోత్సహించటం వంటివి అలవాటు చేస్తే బరువు మరీ పెరగకుండా చూసుకోవచ్చు.

# ప్రగ్య నెవ్వర్ బిఫోర్ బికినీ ట్రీట్



– కంచె – బ్యూటీ ప్రగ్య జైశ్వాల్ వరుస ఫోటోషూట్లు ఇంటర్నెట్‌ని షేక్ చేస్తున్న సంగతి తెలిసిందే. టాలీవుడ్ టు బాలీవుడ్ బోల్డెస్ట్ అందగత్తెల్లో ప్రగ్య పేరు ముందు వరుసలో ఉంది. ఈ భామ నిరంతర బికినీ షోలు ఎల్లపుడూ ఇంటర్నెట్ లో డిబేట్ కి తెర తీస్తూనే ఉన్నాయి. తనదైన అందం, ఆకర్షణతో చెలరేగే ఈ బ్యూటీ ఈసారి కూడా తగ్గేదే లే!! అంటూ



చెలరేగిపోయింది.

తాజాగా ప్రగ్య వైట్ అండ్ వైట్ బికినీలో ఒంపు సొంపుల్ని ప్రదర్శించిన తీరుకు కుర్రకారు మతి చెడింది. టోన్డ్ బాడీ, టోన్డ్ లెగ్స్, అందమైన ఎక్స్ ప్రెషన్స్ తో ప్రగ్య గుండెల్లో గుబులు పెంచింది. అందమైన వైట్ మోనోకినీ ధరించి, దానిపైన కవరింగ్ కోట్ తో ప్రగ్య రసగుళికను తలపించింది. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది.

కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ప్రగ్య ప్రస్తుతం వరస చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. టాలీవుడ్ లో అఖండ 2, టైసన్ నాయుడు లాంటి క్రేజీ చిత్రాల్లో నటిస్తోంది. ఈ రెండూ తనకు కెరీర్ పరంగా ప్లస్ అవుతాయని నమ్ముతోంది. ప్రస్తుతం ముంబై టు హైదరాబాద్ ప్రయాణిస్తున్న ప్రగ్య మునుముందు తెలుగు– హిందీలో వెబ్ సిరీస్ లలోను నటించేందుకు సిద్ధమవుతోందని సమాచారం.

**యాషికా ఆనంద్ యొక్క తాజా ఫోటోషూట్ అభిమానులు తమ అభిమాన క్లిక్‌ని ఎంచుకుంటున్నారు**

## వెంకటేష్, మోహన్ బాబు కాంబో ఎలా మిస్సైంది..?



కొన్ని సినిమా కథగా ఉన్నప్పుడు అనుకున్న కాంబినేషన్స్ వేరే ఉంటాయి. కానీ అవి తెర మీదకు వెళ్లే టైం కి కాస్టింగ్ మారిపోతుంది. అలా ఒక సినిమా కాస్టింగ్ గురించి ఈమధ్య ఆ సినిమా రైటర్ రివీల్ చేసిన విషయం తెలిసి అందరు షాక్ అయ్యారు. ఇంతకీ అదే సినిమా ఎవరు హీరో.. ఎవరి డైరెక్షన్ లో వచ్చింది అంటే.. కాస్త డీటైల్స్ లోకి వెళ్లాల్సిందే.కింగ్ నాగార్జున హీరోగా పూరీ జగన్నాథ్ డైరెక్షన్ లో వచ్చిన సినిమా సూపర్. ఈ సినిమాతోనే తెలుగు తెరకు స్వీటీ అనుష్క పరిచయం అయ్యింది. నాగార్జునతో పాటు ఈ సినిమాలో సోనూ సూద్ కూడా ఇంపార్టెంట్ రోల్ లో నటించారు. ఐతే పూరీ జగన్నాథ్ ఈ సినిమాను అసలైతే కథ రాసుకున్నప్పుడు వెంకటేష్, మోహన్ బాబులతో చేయాలని అనుకున్నారట.వెంకటేష్ డేట్స్ కుదరకపోవడంతో మోహన్ బాబు కూడా ఈ ప్రాజెక్ట్ చేయలేదు. ఐతే నాగార్జునతో అప్పటికే శివమణి చేసిన పూరీ మళ్లీ ఈ కథ చెప్పగా ఆయన చేస్తానని అన్నారట. అలా నాగార్జున ఓకే అయితే మరో పాత్రలో రవితేజ, సునీల్ శెట్టి ఆఖరికి ప్రకాష్ రాజ్ ని కూడా అనుకున్నారట.కానీ ఫైనల్ గా సోనూ సూద్ వచ్చి చేరాడు. అలా సూపర్ సినిమా వచ్చింది. ఐతే ఈ సినిమాలో బాలీవుడ్ భామ అయేషా టకియా కూడా ఒక హీరోయిన్ గా చేసింది. కమర్షియల్ లెక్కలు ఎలా ఉన్నా పూరీ, నాగార్జున కాంబోలో వచ్చిన ఒక స్టైలిష్ యాక్షన్ మూవీగా సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఎన్టీఆర్ తో ఆంధ్రావాలా సినిమా చేసిన పూరీ ఆ సినిమాతో హిట్ కొడతాడని అనుకుంటే అది కాస్త మిస్ ఫైర్ అయ్యింది. ఐతే ఆ సినిమా ఫలితంతో సంబంధం లేకుండా నాగార్జున తనకు శివమణి లాంటి హిట్ ఇచ్చాడని సూపర్ సినిమా అవకాశం ఇచ్చారు.ఐతే సూపర్ సినిమా బ్యాక్ స్టోరీ ముందు వెంకటేష్ మోహన్ బాబు నుంచి రవితేజ, సునీల్ శెట్టి దాకా వెళ్లిన విషయం తెలిసి ఆడియన్స్ షాక్ అవుతున్నారు. ఈ సినిమా తర్వాత పూరీ మహేష్ తో పోకిరి సినిమా చేశాడు. ఆ సినిమా ఇండస్ట్రీ రికార్డులు బద్దలు కొట్టడమే కాదు మహేష్ కి సూపర్ స్టార్ డం తెచ్చిపెట్టింది.



**అనసూయ భరద్వాజ్ ప్రకాశవంత మైన రంగులలో మెరుస్తుంది**